ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 04-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 306 | నిజామాబాద్ | పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై

ఒకేసారి వాదనలు వింటాం!

బీఆర్ఎస్ శాసనసభ్యుల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం స్పష్టీకరణ

ఏడుగురిపై చర్యలు కోరుతూ కేటీఆర్ పిటిషన్

ముగ్గురిపై అనర్హత వేయాలంటూ మరొకటి..

రెండింటినీ కలిపి విచారిస్తామన్న కోర్టు విచారణ 10కి వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. అదే పార్టీకి చెందిన మరో ముగ్గురు ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుతో కలిపి ఈ నెల 10న విచారిస్తామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున కారు గుర్తుపై ఎమ్మెల్యేలుగా గెలిచిన పోచారం శ్రీనివాసరెడ్డి, ఎం.సంజయ్ కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరెకపూడి గాంధీలపై చర్యలు తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గత నెల 15న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతుండగా.. మరో ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ ఈ నెల 10న విచారణకు రానుందని, దాంతో కలిపి దీన్ని కూడా విచారిస్తామని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి పార్టీ ఫిరాయింపులకు

పాల్పడిన దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిపై చర్యలు తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద గత నెల 15న సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్లు (ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై గత నెల 31న విచారణ జరిపిన జస్టిస్ గవాయ్ ధర్మాసనం కేసును ఈ నెల 10కి వాయిదా వేసింది. అదే రోజున 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతకు సంబంధించిన వాదనలను సుప్రీంకోర్టు వినవనుంది.

గ్రూప్-1కు మార్గం సుగమం!

న్యూఢిల్లీ : తెలంగాణ గ్రూప్-1 ఫలితాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త! తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29ను

తరువాయి 2వ పేజీలో...

అర్హులైన జర్నలిస్టులందరికీ

ఇళ్ల స్థలాలు

- హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం

పాలేరు ఫిబ్రవరి 03(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఏళ్లుగా పెండింగ్ లో

తరువాయి 2వ పేజీలో...

'రాజ్‌తరుణ్- లావణ్య'

కేసులో మలుపు!

మహిళలకు డ్రగ్స్ అలవాటు చేసి నగ్న వీడియోలు తీసిన మస్తాన్ సాయి

వందల మంది అమ్మాయిల వీడియోలు తీసి, బ్లాక్‌మెయిల్ చేశాడు

హార్డ్‌డిస్క్ కోసం లావణ్యపై దాడికి యత్నం.. డయల్-100కు ఫోన్

ఆమె ఇంటికెళ్లి మస్తాన్‌సాయిని అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

సినీ నటుడు రాజ్‌తరుణ్- లావణ్య కేసులో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఆ కేసులో కీలకంగా మారిన రవి బవాజీ మస్తాన్ సాయి అలియాస్ మస్తాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనతో సహజీవనం చేసి, పెళ్లి చేసుకొని, ముఖం చాటేశాడంటూ గత ఏడాది జూలై 4న రాజ్‌తరుణ్‌పై లావణ్య నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఇదే కేసులో తమకు పరిచయస్తుడైన మస్తాన్ సాయి.. చాలా మంది మహిళల ప్రైవేట్ వీడియోలు తీశాడని లావణ్య ఆరోపించింది. అలాగే తన వీడియోలు కూడా తీసి రాజ్‌తరుణ్‌కు చూపించి, అతని నుంచి తనను దూరం చేశాడని తెలిపింది. మస్తాన్ తనపై అత్యాచారం చేసేందుకూ ప్రయత్నించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. డ్రగ్స్ సరఫరాదారుడిగా మారిన మస్తాన్.. ఎంతోమంది మహిళలకు మాదకద్రవ్యాలు అలవాటు చేశాడని తెలిపింది. వారు మత్తులో ఉన్నప్పుడు నగ్న వీడియోలు చిత్రీకరించినట్లు తాను గుర్తించానని ఫిర్యాదులో వివరించింది. అందుకు సంబంధించిన హార్డ్‌డిస్క్ తన చేతికి చిక్కిందని లావణ్య ఫిర్యాదు చేసినట్లు నార్సింగ్ పోలీసులు వెల్లడించారు. తన వీడియోలను డిలీట్ చేయాలని చూడగా.. అందులో వంద లాది మహిళల నగ్న వీడియోలు ఉన్నాయని, వాటిని అడ్డం పెట్టుకొని మస్తాన్.. వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడని లావణ్య తెలిపింది. బాధిత మహిళల్లో పెళ్లయినవారు, పెళ్లికాని అమ్మాయిలు ఉన్నారని.. ఎక్కడ తమ జీవితాలు ఇబ్బందుల్లో పడతాయోనని వారు బయటకు రావట్లేదని ఫిర్యాదులో పేర్కొంది.

ఇంటికి వచ్చి దాడి చేయడంతో..

నగ్న వీడియోల హార్డ్ డిస్క్ తన దగ్గర ఉదని తెలుసుకున్న మస్తాన్.. పలుమార్లు ఇంటికి వచ్చి చంపేస్తానని బెదిరించాడని లావణ్య ఆరోపించింది. జనవరి 31న మరోసారి ఇంటికొచ్చి టీవీ, సీసీటీవీలు, ఇతర వస్తువులను ధ్వంసం చేసినట్లు తెలిపింది. సోమవారం మరో స్నేహితుడితో కలిసి వచ్చి తనపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో డయల్-100కు ఫోన్ చేసింది. దీంతో కోకాపేటలోని లావణ్య ఇంటికి చేరుకున్న పోలీసులు అక్కడ డ్రగ్స్ మత్తులో ఉన్న మస్తాన్‌తో పాటు అతని స్నేహితుడు షేక్ ఖాజా మొహియుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ల్యాప్‌టాప్, ఫోన్,

తరువాయి 2వ పేజీలో...

లక్ష డప్పులు, వేల గొంతుల ప్రదర్శనకు

అనుమతి నిరాకరణ అన్యాయం

మా ప్రదర్శనను ప్రభుత్వానికి వ్యతిరేకంగా చూడొద్దు

ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు

మళ్లీ వినతిపత్రం ఇస్తాం.. సీఎం రేవంత్ స్పందించాలి

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

ఎస్సీ వర్గీకరణ కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నో సభలు, సమావేశాలు, ఆందోళనలు, చలో హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహించామని, ఎప్పుడూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. తమ సంస్కృతిని, డప్పు వాయిద్యాన్ని కాపాడుకోవడానికి ఈ నెల 7న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుంచి పెద్ద అంబేడ్కర్ విగ్రహం వరకు లక్ష డప్పులు, వేల గొంతుల పేరుతో తలపెట్టిన తమ సంస్కృతీ ప్రదర్శనకు ప్రభుత్వం, పోలీసు శాఖ వివిధ సాకులు చూ పుతూ అనుమతి ఇవ్వకపోవడాన్ని తప్పుపట్టారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వర్గీకరణకు మద్దతు ఇస్తున్న సంఘాలు, కుల సంఘాల నాయకులతో కలిసి మంద కృష్ణ మాదిగ మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...

2008 డీఎస్సీ అభ్యర్థులకు

కాంట్రాక్టు టీచర్ పోస్టులు

- హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : పనిచేయడానికి సిద్ధంగా ఉన్న డీఎస్సీ-2008 అభ్యర్థుల్లో 1,382 మందికి ఒప్పంద ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు మేరకు ఈ సమస్యపై నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపింది. అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం డీఈడీ అభ్యర్థులకు సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) ఉద్యోగాల్లో ప్రత్యేకంగా 30 శాతం రిజర్వేషన్ కల్పించడంతో తాము నష్టపోయామంటూ బీఈడీ అభ్యర్థులు అప్పటి నుంచి న్యాయపోరాటం చేస్తున్నారు. డీఈడీ అభ్యర్థులు అర్హులేనంటూ ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లు తాజాగా సోమవారం జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి, జస్టిస్ తిరుమలదేవి ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. గతంలో ఈ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నామని అందుకు అనుగుణంగా డీఎస్సీ 2008 అభ్యర్థులకు కాంట్రాక్టు టీచర్ ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిస్తూ గతేడాది ఫిబ్రవరి 24న జీవో 292 జారీఅయిందని తెలిపారు. సర్వీస్ కండిషన్లు తదితర అంశాలపై సబ్‌కమిటీ సూచనల మేరకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని

పేర్కొన్నారు. 2,367 మందికిగాను 1382 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయడానికి ఇప్పటివరకు సమ్మతి వ్యక్తంచేశారని వివరించారు. నియామకాలపై విద్యాశాఖ అందజేసిన ప్రతిపాదనలకు సబ్‌కమిటీ అంగీకారం తెలిపిందని కానీ ఈలోగా ఈ ఏడాది జనవరి 1న శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ విషయం చాలా పాతదని, అందులోనూ హైకోర్టు ఆదేశాల మేరకు జరుగుతున్న ప్రక్రియ కాబట్టి ఆ వివరాలు ఎన్నికల కమిషన్‌కు తెలియపర్చి అనుమతి పొందిన తర్వాత నియామక ఉత్తర్వులు అందజేస్తామని తెలిపారు. ఈమేరకు తగిన సమయం ఇవ్వాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం.. విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

బీసీ కులగణన అంతా తప్పుల తడకే

కాంగ్రెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు - వివక్షతతో కూడిన పాలన సాగిస్తున్న కాంగ్రెస్

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణకు నెత్తి మీద నీటి కుండ లాంటిది పెద్దపల్లి జిల్లా అని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.సోమవారం జిల్లాలో పర్యటించిన ఆమెకు జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్యక్షతన నిర్వహించి సమావేశంలో పార్టీ కార్యకర్తలు,టీబీజీకేఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొని మాట్లాడారు.బీఆర్ఎస్ చేసిన ఉద్యమానికి తలొగ్గి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, కానీ బీసీ గణన సరిగా జరగలేదని ఆరోపించారు.కాంగ్రెస్ చేపట్టిన కులగణన అంతా తప్పుడు తడకలా ఉందని విమర్శించారు.బీసీ జనాభాపై కాంగ్రెస్ తప్పుడు లెక్కలు చెబుతోంది.అసలు కాంగ్రెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.తెలంగాణ ఏర్పాటు తరువాతనే పెద్దపల్లి జిల్లాగా

ఏర్పడిందని,బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే రామగుండానికి సింగరేణి మెడికల్ కళాశాల వచ్చిందని గుర్తు చేశారు.పెద్దపల్లి జిల్లా ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను

తరువాయి 2వ పేజీలో...

10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై

ఒకేసారి వాదనలు వింటాం!

మొదటి పేజీ తరువాయి...

రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ బి.శృతి, పి.రాంబాబుతోపాటు మరికొందరు గత నెల 22న సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేశారు. ఆ పిటిషన్లు సోమవారం జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఆదిత్య సోంది, మోహిత్ రావు వాదనలు వినిపిస్తూ.. జీవో 29తో వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లే ప్రమాదముందని, దాన్ని రద్దు చేసి.. గ్రూప్-1 పరీక్షలను మరోసారి నిర్వహించాలని కోరారు. అయితే, గ్రూప్-1 పరీక్షలు పూర్తయ్యాయని, ఫలితాలు ప్రకటించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినందున ఆ విషయంలో కలగజేసుకోవడం సరికాదన్న ధర్మాసనం.. పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని, జీవో 29ని రద్దు చేయాలంటూ గతంలోనూ రాంబాబు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. గ్రూప్-1 పరీక్షలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించడం లేదని ఆరోపించారు. ఆ పిటిషన్‌ను అప్పటి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారించింది. స్వయంప్రతిపత్తి కలిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పరీక్షలు వాయిదా వేయాలని ఎలా ఆదేశించగలమని అప్పటి సీజేఐ ప్రశ్నించారు. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరదని చెబుతూ రిట్ పిటిషన్‌ను కొట్టేశారు. మొత్తం మీద సుప్రీంకోర్టులో దాఖలైన రెండు పిటిషన్లను కొట్టివేయడంతో తెలంగాణలో గ్రూప్-1 ఫలితాలకు మార్గం సుగమమైంది.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

మొదటి పేజీ తరువాయి...

ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటేతన దృష్టికితీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

'రాజ్‌తరుణ్- లావణ్య' కేసులో మలుపు!

మొదటి పేజీ తరువాయి...

హార్డ్‌డిస్క్ స్వాధీనం చేసుకున్నారు. నగ్న వీడియోలు తీసి, తనతో పాటు వందలాది మంది మహిళల జీవితాలతో ఆడుకుంటున్న మస్తాన్‌పై చర్యలు తీసుకోవాలని లావణ్య చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు అతనిపై బీఎన్ఎస సెక్షన్ 329(4), 324(4), 109, 77, 78ల కింద కేసు నమోదు చేశారు. మస్తాన్‌ను అరెస్టు చేశారు. మరో నిందితుడు ఖాజాకు నోటీసులు జారీ చేశారు.

మస్తాన్ హార్డ్ డిస్క్‌లో నిఖిల్ వీడియోలు

మస్తాన్ వద్ద ఉన్న మరో హార్డ్ డిస్క్‌లో వందలాది మహిళల నగ్న వీడియోలతో పాటు సినీ నటుడు నిఖిల్, గతంలో డ్రగ్స్ కేసులో అరెస్టయిన ఒక ప్రముఖ టిఫిన్ సెంటర్ యజమాని ప్రభాకర్‌రెడ్డి ఫోన్లను హ్యాక్‌చేసి వారి ప్రైవేట్ వీడియోలను సైతం స్టోర్ చేసినట్లు సమాచారం.

మస్తాన్‌పై పలు క్రిమినల్ కేసులు..

మస్తాన్‌పై ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇందులో గుంటూరు జిల్లాలోని పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో, సైబరాబాద్ పరిధిలోని మోకిల స్టేషన్‌లో, నార్సింగ్ స్టేషన్‌లోబీ విజయవాడ వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదయ్యాయి.

నాలాగా మరికొందరి జీవితాలు బలి కాకూడదు: లావణ్య

ఈ హార్డ్‌డిస్కను పోలీసులకు ఇచ్చినా సరే నాకు ప్రాణహాని తప్పదు. కానీ, నాలాగా ఇతర మహిళల జీవితాలు ఇలాంటి వెధవలు తీసే వీడియోల వల్ల బలికాకూడదు. నాకు న్యాయం జరిగినా, జరగకపోయినా కనీసం ఈ ఫిర్యాదు చూసైనా మహిళలు జాగ్రత్త పడతారు. పోలీసుల పట్ల పూర్తి విశ్వాసంతో అన్ని ఆధారాలున్న హార్డ్ డిస్క్‌ను అందిస్తున్నా. అదేవిధంగా మస్తాన్ దగ్గరున్న మరో రెండు హార్డ్ డిస్క్‌లను, అన్ని ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు తీసుకొని, మహిళల డేటాను డిలీట్ చేయాలని కోరుతున్నా.

బీసీ కులగణన అంతా తప్పుల తడకే



మొదటి పేజీ తరువాయి...

గెలిపించినా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 8,బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నా బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం గుండుసున్నానే ఇచ్చిందని విమర్శించారు.బీఆర్ఎస్ హయంలో సింగరేణిలో 13 వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు.సింగరేణిలో డిపెండెంట్ అలియాస్ సమస్య పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు.అలియాస్ సమస్యపై ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన రేవంత్ రెడ్డికి ఇప్పుడు అలియాస్ సమస్య కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కాగితాలను మార్చుతుంటే, బీఆర్ఎస్ హయాంలో తాము కార్మికుల జీవితాలు మార్చామని అన్నారు.సింగరేణి నిధులు డీఎంఎఫ్టీ పేరుతో కొడంగల్‌కు తరలించుకుపోతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షతతో కూడిన పాలన సాగిస్తుందని మండిపడ్డారు.సింగరేణిలో 13 శాతం ఉన్న బోనస్‌ను బీఆర్ఎస్ 32 శాతానికి పెంచిందని వెల్లడించారు.సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రాత్రికల్లా రైతు భరోసా డబ్బులు వేస్తామని చెప్పిన రేవంత్ ఏ గ్రామంలో ఒక్క మూలకు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.సింగరేణి కార్మికులను,విద్యార్థులను,మహిళలను,రైతులను అందరినీ కాంగ్రెస్ మోసం చేస్తోందని అన్నారు.మళ్ళీ మళ్ళీ సర్వేలు అంటూ జనాన్ని ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే అప్పుడు బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.2001 నుండి నేటి వరకు టీఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ పార్టీకి చేస్తున్న సేవలను ఎమ్మెల్సీ కవిత కోనియాడారు.రాజ్ కుమార్ ను అభినందించారు.అలాగే టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్ కుమార్ ను కేసీఆర్ నాటిన మొక్క మా తమ్ముడూ అంటూ సంబోదిస్తూ కార్యకర్తల్లో ఉత్సహాన్ని నింపారు.సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్ కుమార్,టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి,మాజీ జిల్లా గ్రందాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,జాగృతి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేష్,బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు మూల విజయ రెడ్డి,మథని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజా,సర్దార్ రవిందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,సురేందర్ రెడ్డి,శంకర్,లక్ష్మణ్, శ్రీనివాస్,గడప రాజయ్య,దానరి ఉష,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు, వేల గొంతుల ప్రదర్శనకు

అనుమతి నిరాకరణ అన్యాయం

మొదటి పేజీ తరువాయి...

పోలీసులు ఆరు అంశాలను చూపుతూ తమ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారని పేర్కొన్న ఆయన.. శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అసాంఘిక శక్తులు వచ్చే ప్రమాదం ఉందనడం అన్యాయమని చెప్పారు. తమ ప్రదర్శనకు అనుమతి ఇవ్వవద్దని సీఎం ఏమైనా చెప్పారా అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ ప్రదర్శనను చూడవద్దని, శాంతియుతంగా జరుగుతుందని చెప్పారు. డీజీపీ, సీపీతో సీఎం మాట్లాడాలని కోరారు. ప్రభుత్వం గత ఏడాది డిసెంబరు 9న సచివాలయం వద్ద లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించిందని, తమ ప్రదర్శనకు అనుమతి ఎందుకు ఇవ్వరని నిలదీశారు. ప్రభుత్వానికో న్యాయం తమకో న్యాయమా అని ప్రశ్నించారు. తమ ప్రదర్శన గిన్నిస్ బుక్‌లో చోటుదక్కేలా ఉంటుందన్నారు.

శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం

ఎమ్మార్పీఎస్ ర్యాలీకి అనుమతి నిరాకరణపై పోలీసుశాఖ వివరణ

హైదరాబాద్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఈ నెల 7న తలపెట్టిన ర్యాలీ, బహిరంగ సభకు అనుమతిస్తే శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలుగుతుందని పోలీసులు పేర్కొన్నారు. అనుమతి నిరాకరించడానికి కారణాలను శాంతిభద్రతల విభాగం అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ సోమవారం తెలిపారు. 'ర్యాలీ, సభకు హాజరయ్యేవారి సంఖ్యను ఎమ్మార్పీఎస్ తెలపలేదు. ఎక్కువ మంది వస్తే ట్రాఫిక్ నిర్వహణతో పాటు ఇతర సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి సమయాల్లో సంఘ విద్రోహ శక్తులు సమస్యలు సృష్టించే అవకాశాలు ఉంటాయ'ని పోలీసులు పేర్కొన్నారు. ఈ నెల 7న పనిదినం కావడం, ర్యాలీ నిర్వహించాలనుకున్న ప్రాంతం హైసెక్యూరిటీ జోన్‌లో ఉండటంతో సచివాలయానికి వచ్చే వీవీఐపీలు, ఉద్యోగులు, సందర్శకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం దారుల

సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి

ఖమ్మం ఫిబ్రవరి 03(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కురుమ యాదవుల , గొర్రెల పెంపకం దార్ల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ , జిల్లా యాదవ ఉద్యోగుల అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు నగదు బదిలీ చేయాలని , యాదవులకు చట్టసభలలో జిల్లా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని , రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో యాదవులకు సముచితమైన ప్రాధాన్యత ఇవ్వాలని , ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఆ ప్రకటించాలని , ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని , గత ప్రభుత్వం ఎస్ ఆర్ డి పి పథకాన్ని రెండో విడత ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసిందని , ఆగిపోయిన వారికి స్కీమును కొనసాగించాలని , కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని , తదితర సమస్యలపై మంత్రి పొంగులేటి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని . దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి అతి తొందరలో సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు , మొరి మేకల కోటయ్య , కనక బండి విజయలక్ష్మి , బమ్మిడి శ్రీనివాస్ , నన్నే బోయిన పద్మ , తుప్పాత్ రవికుమార్ కురుమ , ముత్తయ్య కురుమ , గజ్జి సూరిబాబు యాదవ్ , అంగడాల నరసింహారావు, మంద నాగేశ్వరరావు , జాల నరసింహారావు , పొదిలి సతీష్ , బండారు ప్రభాకర్ , వాకదాని కోటేశ్వరరావు , బొల్లి కొమరయ్య , జోనబోయిన పాపయ్య , పొదిలి భూపతి , తోడేటి లింగరాజు , మారుతి ఎట్టయ్య , కాసు మల్లేష్ , మేడిదల మల్లేష్ , రాగం బాబురావు , సత్తి వెంకన్న , మెండే వెంకటేష్ , రాధాకృష్ణ యాదవ్ మరియు తదితర యాదవ నాయకులు పాల్గొన్నారు .

ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

మధిర ఫిబ్రవరి 3(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు.రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి నిధులు కేటాయించడంలో కేంద్రం విఫలం

: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నికల అబ్జర్వర్

న్యూఢిల్లీ,హైదరాబాద్, ఫిబ్రవరి3 (ప్రజా కలం ప్రతినిధి):

ఢిల్లీ లో సీమపురి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి రాజేష్ లీలొటియా గారి తరపున నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్ గా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ప్రచారం నిర్వహించారు. అనంతరం డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ ఢిల్లీ పై చిన్నచూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని అయినటువంటి ఢిల్లీకి నిధులు కేటాయించడంలో మరియు ప్రత్యేక నిధులు ఇవ్వకుండా చూడడం దౌర్భాగ్యం మరియు ఢిల్లీ ప్రజలను డెవలప్మెంట్ కు నోచుకోకుండా చేస్తున్నారని బిజెపి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారంటూ దుయ్యబట్టారు. ఎలక్షన్ ఉన్నప్పటికీ కూడా రాజధాని అయినటువంటి ఢిల్లీకి ప్రత్యేక నిధులు ఇవ్వట్లేదు అంటే ఢిల్లీ మీద ఎంత ప్రేమ ఉందో ఢిల్లీ ప్రజలు తెలుసుకోవాలని రామకృష్ణ అన్నారు. బిజెపి కుల మతాల మధ్యలో చిచ్చులు పెడుతూ మోసపూరిత రాజకీయాన్ని నడుపుతూ పబ్బం గడుపుతున్నారని బీజేపీ ప్రజలకు ఏం చేసింది లేదని పేదప్రజలను పట్టిపీడిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న పేద ప్రజల వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు మోసపోతున్నారని వారు తెలియజేశారు రోడ్డు పక్కన పండ్లు అమ్ముకునే కొట్టు నుంచి మొదలుకొని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారు రాహుల్ గాంధీ గారి నాయకత్వాన్ని కోరుకుంటున్నారు ప్రచారంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారంటూ డాక్టర్ రామకృష్ణ గారు తెలియజేశారు ప్రస్తుత సీఎం ఢిల్లీని సర్వం ముంచుతున్నారని వారిని సీఎంగా ఎంచుకున్నందుకు వారు ఏం చేసింది లేదని చెప్తున్నారు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టే విధంగా ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారని, కర్ణాటక మరియు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఎలా పట్టం కట్టారో ,ఢిల్లీ ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి అదే విధంగా పట్టం కట్టే లాగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పై ప్రేమ ఆదరణ చూపుతున్నారని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పర్తి శ్రీధర్ వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి ఓయూ జేఏసీ మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి3 (ప్రజా కలం ప్రతినిధి)

ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ తలపెట్టిన లక్ష డబ్బులు, వేల గొంతులు సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతుగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయాలని కోరారు. ఉద్యోగ నోటిఫికేషన్ కంటే ముందే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఎస్సీ సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలుకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో తలపెట్టిన వేల గొంతులు, లక్షతప్పుల కార్యక్రమంలో దళిత, బహుజన, ఆదివాసీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు అరేం అరుణ్, గౌరీ వేణి ప్రవీణ్, రాజు,శోభన్ బాబు,ఆంజనేయులు,కుమార్, విజయ్, శ్రీనివాస్,శ్యామ్, రాజ్ కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆

ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, ఫిబ్రవరి 4, 2025

ఎండపల్లి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎండపల్లి, ఫిబ్రవరి 03 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేయడానికి, ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా ఎండపల్లి గ్రామం లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘు వర్ధన్ ఉపాధ్యక్షులు, దీకొండ రాజేశం ప్రధాన కార్యదర్శి చెన్న హన్మయ్య అధికార ప్రతినిధి మంతెన మహేష్ కోశాధికారి కనుకుట్ల ప్రశాంత్ ప్రచారకార్యదర్శి చెన్న అంజి ముఖ్య సలహాదరు చెన్న సతీష్ గౌరవ అధ్యక్షులు మంతెన నర్సయ్య, దొనకొండ శంకర్ కార్యవర్గ సభ్యులు రాజేశం లక్ష్మణ్ సంతోష్ మహేష్ శంకర్, పవన్, లచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మంతెన లక్షణ్, బచ్చల స్వామి, జగదేవ్ పేట గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చల శేఖర్, ప్రధాన కార్యదర్శి చెన్న శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మారుతీ తదితరులు, పాల్గొన్నారు.

విద్య కమిషన్ ప్రజా అభిప్రాయ సేకరణ వాయిదా

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకాలం జిల్లా ప్రతినిది) ఫిబ్రవరి 4న నిర్వహించవలసిన విద్యా కమిషన్ చే రాష్ట్ర నూతన విద్యా పాలసీ రూపకల్పనపై నిర్వహించవలసిన ప్రజా భిప్రాయ సేకరణను తాత్కాలికంగా వాయిదా వేయడమైనదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షహౌఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

రుద్రంగి, పిబ్రవరి 03, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలు వేసి పూజలు చేసారు. అనంతరం ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ.. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఎల్లవేళలా ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పంతులు మంచే నారాయణ పాల్గొన్నారు.

క్యాన్సర్ తో మరణించిన ఎస్.ఐ రాజమౌళి కుటుంబానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

జగిత్యాల క్రైమ్, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) : 2012 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ కి చెందిన రాజమౌళి 2018 సంవత్సరంలో క్యాన్సర్ తో మరణించినందున అతడి కుటుంబాన్ని ఆదుకోవడం కొరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్న 2012 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ మేట్స్ అందరు కలిసి 4 లక్షల రూపాయలు సమకూర్చినారు. వాటిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ చేతుల మీదుగా రాజమౌళి సతీమణి, కూతురుకి 4 లక్షల రూపాయల చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2012 పోలీస్ బ్యాచ్ కి చెందిన తోటి బ్యాచ్ మేట్స్ మేము అండగా ఉన్నాము అని ముందుకు వచ్చి రాజమౌళి కుటుంబానికి 4 లక్షలు ఆర్థిక సాయం అందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. రాజమౌళి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, వారికి ఏదైనా సమస్య వస్తే నేరుగా సంప్రదించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లు శ్రీనివాస్, వేణుగోపాల్, కృష్ణ రెడ్డి, రవి, వేణు, రహీమ్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన వేముల సతీష్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 409 లో 11 ఎకరాల 7 గుంటల పట్టా భూమి ఉందని,దీనికి ప్రస్తుతం రైతు బంధు రావడం లేదని,రైతు భరోసా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మండల తహసీల్దార్ కు రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో ఉన్న నక్కలా ఒర్రె అనే చిన్న నదికి ఇరువైపులా కట్టడాలు జరుగుతున్నాయని,అన్నది ఆక్రమణకు గురవుతుందని,ఐకేపి కోసం సర్వే నెంబర్ 66 లో భూమి చదును చేస్తే ఒక సింగరేణి ఉద్యోగి తన పేరు మీదకు ఎక్కించుకున్నారని, ప్రభుత్వ భూములు కబ్జాకి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తహసిల్దార్,ఏడి ల్యాండ్ సర్వేలకు రాస్తూ చర్యలు చేపట్టాలని అధినేత కలెక్టర్ తెలిపారు.రామగిరి మండలం వకీల్ పల్లె గ్రామానికి చెందిన స్వప్న తన భర్త దివ్యాంగుడైనందున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా హౌసింగ్ విభాగానికి రాస్తూ అర్హత మేరకు మంజూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకాలం జిల్లాప్రతినిధి)

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నులి పురుగుల నివారణకు చేపట్టే మందుల పంపిణీ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ ఫిబ్రవరి 10,2025 జాతీయ నులిపురుగుల నివారణ దినొత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని,వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని,వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు.జిల్లాలోని 706 అంగన్ వాడి కేంద్రాల్లోని పిల్లలకు,695 ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు,53 జూనియర్ కళాశాలలో యువకులు మొత్తం 2,27,251మంది 1-19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రం,ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.వైద్య అధికారులు,ఐసిడిఎస్ సూపర్వైజర్లు,అంగన్ వాడి టీచర్లకు,ఆశ కార్యకర్తలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ,అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు.495 మంది ఆశావర్కర్లు, అంగన్ వాడి టీచర్లు,వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10,2025 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17,2025 నాడు అందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు,కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.గ్రామాలలో స్థానిక నాయకులు,పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని,కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని,పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినొత్సవ నిర్వహణ,మాత్రల పంపిణీ పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనేమియా వంటి వ్యాధి విస్తరణ తగ్గిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమం అమలుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని,ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారిన మారని

కార్మికుల జీవితాలు

- కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

- సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి

పెద్దపల్లి ఫిబ్రవరి 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వాలు మారిన కార్మికుల జీవితాలు మారడం లేదని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు.సోమవారం పెద్దపెల్లి జిల్లా ప్రెస్ క్లబ్ లో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.అనంతరం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వెల్ఫేర్ బోర్డు నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టాలనుకుంటున్నారని అలా చేస్తే ఇన్సూరెన్స్ సంక్షేమ పథకాలు కార్మికులకు అందకపోవచ్చు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే గత నాలుగు నెలలుగా ఒక క్లైమ్ కూడా అప్రూవ్ కావడం లేదన్నారు.ప్రవేట్ పరం చేయాలన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోని కార్మికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు,జనరల్ సెక్రెటరీ భైరీ శంకర్,కుంభం లక్ష్మీనారాయణ, ఇటిక్యాల సుధాకర్,పల్లెర్ల మల్లేశం, గుంటి సంతోష్,గడ్డం శంకర్,శ్రీనివాస్, పెద్దపల్లి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్,ఎలిగేడు మండల అధ్యక్షులు ఏసుదాసు,కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు మధుకర్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కొడిపాకస్వామి, మంథని మండల అధ్యక్షులు నామని పుల్లయ్య,రామగిరి మండల అధ్యక్షులు తొగరి చంద్రయ్య,సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు మాటేటి మదనయ్య,ముత్తారం మండల అధ్యక్షులు కోలనీ కుమారస్వామి, సీనియర్ కార్మిక నాయకులు ఆరెపల్లి రత్నం,తాటిపాముల నర్సయ్య, శ్రీనివాస్ తదితర కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ఆందోళన

జగిత్యాల ఫిబ్రవరి 03 (ప్రజాకాలం జిల్లా ప్రతినిధి): కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు అన్యాయం జరిగిందని సోమవారం జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆందోళన చేపట్టారు.కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమంలో పార్టీ భాద్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రతి సోమవారం ప్రజలసౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

భారత మహిళా ఖోఖో కోచ్ నరేష్ నాయక్ కు శాలువాతో ఘనంగా సన్మానం

ఎండపల్లి, ధర్మారం ఫిబ్రవరి 03 : (ప్రజా కలం ప్రతినిధి) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలో ప్రపంచ మహిళల ఖోఖో జట్టు విజయం లో కీలక పాత్ర పోషించిన ప్రధాన కోచ్, ధర్మారం మండలం బంజేరుపల్లికి చెందిన ఇస్లావత్ నరేష్ నాయక్ ను ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యం లో సోమవారం నాడు ఘనంగా శాలువా తో సన్మానించారు. భారత మహిళల ఖోఖో జట్టు ప్రపంచ ఛాంపియన్ షిప్ సాధించ డం లో కోచ్ గా సంపూర్ణ పాత్ర పోషించి విజయంలో తన ముద్ర వేసుకున్న నరేష్ నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ డాక్టర్ కామనీ శ్రీనివాస్, డిస్టిక్ చీఫ్ కో-ఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి కార్యదర్శి ఎండి ముజాహిద్ కోశాధికారి కట్ట రమేష్, వైస్ ప్రెసిడెంట్ నాడెం శ్రీనివాస్ లయన్స్ సభ్యులు మిట్టపల్లి చంద్రకాంతరెడ్డి, విట్ట రవి, ఈగం ప్రసాద్, అక్కనపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు ఇరువురు కలిసి అలాగే అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ కోశాధికారి తోడేటి మురళి గౌడ్ ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి రీజనల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్ బొమ్మ గాని సతీష్ గౌడ్ తిరుపతి నాయక్ ల ఆధ్వర్యంలో శాలువా, పూల, బోకెతో ఘనంగా సన్మానించారు

ప్రజాకలం

మంగళవారం, ఫిబ్రవరి 4, 2025

వ్యవ'సాయ'మే ప్రధానం..

బడ్జెట్ గరీబ్ (పేదలు), యువత, అన్నదాత (రైతు), నారీ (మహిళలు)పై దృష్టి సారిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ ఈరోజు తన వరుసగా ఎనిమిదో బడ్జెట్‌ను ప్రారంభిస్తూ తెలిపారు. ఈ బడ్జెట్ వృద్ధిని వేగవంతం చేయడానికి, సమ్మిళిత అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కొనసాగిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు. ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఉత్తేజపరచడం, గృహ మనోభావాలను పెంపొందించడం, భారతదేశంలో పెరుగుతున్న మధ్యతరగతి శక్తిని బలోపేతం చేయడం దీని లక్ష్యం అని ఆమె అన్నారు. భౌగోళిక రాజకీయ ఎదురుగాలులు ప్రపంచ వృద్ధిని నెమ్మదిస్తాయని, భారతదేశ ఆర్థిక వ్యవస్థ అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భారతదేశ అభివృద్ధి ట్రాక్ రికార్డ్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని తెలిపారు.తెలుగు కవి మరియు నాటక రచయిత గురజాడ అప్పారావు అన్న దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న నినాదం ప్రస్తావిస్తూ సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈల పెట్టుబడులు, ఎగుమతులు భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించే ఇంజిన్లు అని ఆమె అన్నారు. వ్యవసాయ రంగంలో, ప్రభుత్వం ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను చేపడుతుందని ఆమె చెప్పారు. ఈ పథకం ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణను స్వీకరించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె చెప్పారు. ఇది నీటిపారుదలని బలోపేతం చేయడానికి మరియు రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణ లభ్యతను మెరుగుపరచడానికి కూడా దోహదపడుతుందని ఆమె అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఇప్పటి వరకు ఇచ్చే 3 లక్షల రూపాయలను ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్టు కేంద్రం తన బడ్జెట్‌లో ప్రకటించింది. భారతదేశ సాంప్రదాయ పత్తి పరిశ్రమను ప్రోత్సహించడంపై మోదీ సర్కార్ ఫోకస్ చేసింది. పత్తి ఉత్పత్తికి 5 సంవత్సరాలలో చేయూత అందించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది.జిల్లాలను అభివృద్ధి చేసి వలసలను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా 100 జిలాల్లోల ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పెట్టబోతున్నట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు. దీని ద్వారా 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం లభించనుంది. ప్రజలకు తక్కువ ధరకే ఎరువులు అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్రం మూడు యూరియా ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఈసారి చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలతో పాటు స్టార్టప్‌లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వారి కోసం కేంద్రంలో ప్రత్యేక ఫండ్ పెట్టనుంది. ఎంఎస్ఈలు, స్టార్టప్‌లకు గరిష్టంగా 20 కోట్ల రుణాలు ఇవ్వనుంది. వారికి సైతం కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని చూస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మల పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదవ బడ్జెట్ ప్రసంగంలో ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అదనంగా 6,500 సీట్లు క్రియేట్ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఎమ పాట్నాను విస్తరిస్తున్నట్లు తెలిపారు. "గత 10 సంవత్సరాల్లో 23 ఎమిలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 65,000 నుంచి 1.35 లక్షలకు 100 శాతం పెరిగింది. 2014 తర్వాత ప్రారంభించిన 5 ఎమిల్లో 6,500 మంది విద్యార్థులకు విద్యను సులభతరం చేయడానికి అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాం. " అని సీతారామన్ చెప్పారు. ఎమ, పాట్నాలో హాస్టల్, ఇతర మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని కూడా విస్తరిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందిస్తామని సీతారామన్ చెప్పారు. పాఠశాలలు, ఉన్నత విద్య కోసం భారతీయ భాషా పుస్తకాల డిజిటల్ రూపాన్ని అందించడానికి ప్రభుత్వం 'భారతీయ భాషా పుష్తక్' పథకాన్ని ప్రారంభిస్తుందని ఆమె తెలిపారు500 కోట్ల వ్యయంతో విద్య కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సీతారామన్ ప్రకటించారు. 2023లో వ్యవసాయం, ఆరోగ్యం, స్థిరమైన నగరాల కోసం కృత్రిమ మేధస్సులో మూడు అత్యుత్తమ కేంద్రాలను ఆమె ప్రకటించారు.రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో 75,000 సీట్లు పెంచే లక్ష్యంతో అదనంగా 10,000 సీట్లు యాడ్ చేయనుంది. "మా ప్రభుత్వం పదేళ్లలో దాదాపు 1.1 లక్షల యుజి, పిజి వైద్య విద్య సీట్లు పెంచారు. ఇది 130 శాతం పెరుగుదల" అని ఆమె చెప్పారు.కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను ఉండదని సీతారామన్ ప్రకటించారు. "అన్ని పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూర్చేలా బోర్డు అంతటా స్లాబ్‌లు, రేట్లు మారనున్నాయి." అని ఆర్థిక మంత్రి చెప్పారుకొత్త ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనాన్ని ప్రకటించారు. రూ. 12 లక్షల వరకు (నెలకు సుమారు రూ. 1 లక్ష) ఆదాయం ఉన్న వ్యక్తులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. జీతం పొందే పన్ను చెల్లింపుదారులకు, రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ కారణంగా ఈ పరిమితిని రూ. 12.75 లక్షలకు పెంచారు. "మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది." అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100% తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది.పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, ఊ, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది

త్రిశక్తి ఆలయంలో పూజలు

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 3 (ప్రజా కలం) పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో వసంత పంచమి పురస్కరించుకొని అక్షర అభ్యాస కార్యక్రమంను నిర్వహించారు. పురోహితులు సాకేత్ శాఖిల్ శాస్త్రి వేదమంత్రాలతో అక్షర అభ్యాస కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం, సముద్రాల భానుమూర్తి బేతు భాస్కర్ ఉడుత శ్రీనివాస్ ఆడెపు రమణ పలువురు పాల్గొన్నారు

ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, ఫిబ్రవరి 4, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి

4

పోలీసు శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల క్రైమ్, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) : శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా అశోక్ కుమార్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మ్డ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ కిరణ్ కుమార్ ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏఆర్ అదనపు ఎస్పి బీమ్ రావు ఎస్పీ కి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ. ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది మొత్తం ఒకే దగ్గరకు వచ్చి శిక్షణా సమయంలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తు చేసుకునే అవకాశం మొబిలైజేషన్ ద్వారా కలుగుతుందని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, రామకృష్ణ , వేణు, రిజర్వ్ సబ్- ఇన్స్పెక్టర్ లు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు.. టీచర్స్ స్థానానికి ముగ్గురు..

మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు.. నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి

జగిత్యాల ఫిబ్రవరి 03(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లోనూ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు. సోమవారం నాడు రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడం వల్ల నామినేషన్లు స్వీకరణ జరగదని, ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన,13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సందేహాలను నివృత్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులు రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి తూ.చ తప్పకుండా పాటించాలని ,ర్యాలీలు, సమావేశాలు, సభలు తదితర వాటికి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆమె కోరారు .

నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు తగిన సూచనలు, సలహాలు అందించేందుకు అధికారులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి..

కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరు శ్రీకాంత్ అనే అభ్యర్థి ఇటు గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు రెండు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన దూడ మహిపాల్, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెంకు చెందిన గవ్వల లక్ష్మి, మేడ్చల్ కు చెందిన కంటే సాయన్న గ్రాడ్యుయేట్ స్థానానికి ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. హైదరాబాద్ కు చెందిన చాలిక చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ స్థానానికి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అదిలాబాద్ కు చెందిన మంచికట్ల ఆశమ్మ ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

టీచర్స్ ఎమ్మెల్సీ కి ముగ్గురు..

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కూర రఘోతంరెడ్డి, చాలిక చంద్రశేఖర్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ఒక్కొక్క సెట్టు నామినేషన్, సిలివేరు శ్రీకాంత్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఆయా అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి నామినేషన్లను స్వీకరించారు. పోలీసులు ఈ మేరకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే. మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)మండల కేంద్రంలో నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గురువులు మల్లేశం,శశికాంత్ రెడ్డి,సంపత్,లను 2000-2001 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మాదాసు సతీష్,గాదర్ల వెంకట్ రాజం,శాలవల తో సన్మానించి పాదాభివందనాలు చేశారు.వసంత పంచమి సందర్భంగా గురువులను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా కుటుంబానికి భద్రత

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 3 (ప్రజా కలం)ప్రమాద బీమా పథకాలు కుటుంబానికి అండగా ఉంటాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెట్ పల్లి గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం గాయత్రి బ్యాంకు ఖాతాదారుడు కోమటి కొండాపూర్ కు చెందిన పిట్ల నర్సయ్య కొన్ని నెలల క్రితం బైకు యాక్సిడెంట్లు లో మృతి చెందాడు. నర్సయ్య గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కలిగి ఉన్నాడు. దీనితో అతనికి సంబంధించిన ఇన్సూరెన్స్ లక్ష రూపాయలు నామిని అయినా భార్య పిట్ల జయలక్ష్మి కు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చే బ్యాంకు ఇన్సూరెన్స్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం ప్రతీ ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింపచేయడం చాలా మంచి పాలసీ అన్నారు.ఇటువంటి గాయత్రి బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరని అన్నారు. ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్ ను, అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ బోండ్ల మధు, కావ్యనందు. తదితరులు పాల్గొన్నారు

గజ్జెల స్వామి కుటుంబాన్ని పరామర్శించిన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

ఎండపల్లి, పెగడపల్లి ఫిబ్రవరి 03 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం ఈమధ్యనే అనారోగ్యంతో మృతి చెందిన పెగడపల్లి మాజీ జడ్పీటీసీ ఉద్యమ నాయకురాలు గజ్జెల వసంత మరణం చాలా బాదకరమని అమె భర్త బహుజన నేత గజ్జెల స్వామిని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పరామర్శించారు సోమవారం రోజున గజ్జల స్వామి ఇంటికి వెళ్లి గజ్జెల వసంత చిత్రపుటానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ గజ్జెల స్వామి విద్యార్థి దశలోనే తనకు ఉద్యమ గురువు అని అతని సోదరుడు జేఏసీ, టిఎవైఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం లకు సహచర ఉద్యమ నాయకునిగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇరువురు భవిష్యత్తులో మరిన్ని సమాజ హితపు సేవలు చేయాలని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొనగిరి మల్లారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు జిల్లా నాయకులు శనిగారపు రాజేష్ ఎం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం..

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 3 (ప్రజా కలం ప్రతినిధి)డ్రైవర్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. మండలంలోని గోదూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తుండేవాడు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా డివిజన్ డ్రైవర్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వారి వంతుగా ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గులావత్ శివలాల్, గుట్టయ్య, సంపత్ గౌడ్, గంగాధర్, రాజయ్య, నరసయ్య, మోహన్, గంగారెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

25 క్వింటాళ్ల రేషన్ రైస్ పట్టివేత

రేషన్ రైస్ తరలిస్తే కేసులు- మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 13 (ప్రజా కలం):రేషన్ రైస్ ను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. సోమవారం మెట్ పల్లి పట్టణంలోని కోదండ రామాలయం ఎదుట సివిల్ సప్లై వారితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా, బొలెరో వ్యాన్ నంబరు టీఎస్ 21 7963 గల వాహనం, దాని డ్రైవర్, ఓనరు ఎండి అజీమ్ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సుమారు 25 క్వింటాల పిడిఎస్ రైసు అక్రమంగా తరలిస్తుండగా, ఆ వ్యానును ఆపి వ్యానులోని రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని బోలోరో వ్యాన్ ను, దాని డ్రైవర్, ఓనర్ పై చర్య నిమిత్తం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ తనిఖీలలో మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్, తన సిబ్బంది, సివిల్ సప్లై సిబ్బంది కలిసి తనిఖీలు చేసినట్లు నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, ఫిబ్రవరి 4, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి

5

వసంతపంచమిరోజు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం..

గోదావరిఖని, ఫిబ్రవరి 3 : (ప్రజా కలం ప్రతినిధి) వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్ టి పి సి పర్మనెంట్ టౌన్ షిప్ లోని డి టైప్ క్వాటర్ అంగన్వాడీ కేంద్రం లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. రామగుండం అర్బన్ సి డి పి ఓ ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ కే సుజాత అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు పుష్ప, యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, పేరెంట్స్ మిట్టపెల్లి మౌనిక, జీల మౌనిక,సతీష్, జిమ్మిడి పద్మ, కృష్ణ స్వామి, పి పద్మ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రాజారాంపల్లి గ్రామానికి ప్రత్యేక ఎంపీటీసీ హోదా

ఎండపల్లి, ఫిబ్రవరి 03 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామాని కి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగిందని మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం తెలిపారు గ్రామాభివృద్ధి, కి సామాజిక సంక్షేమం, ప్రజల హితాన్ని దృష్టిలో ఉంచుకుని మీరు అందించిన సహాయానికి, మార్గదర్శనానికి, ప్రోత్సాహానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు రాజారాంపల్లి గ్రామ ప్రజలకు ప్రత్యే కంగా గ్రామ పెద్దలు, నాయకులు యువత, ప్రతి ఒక్కరూ కలసి రాజకీయ పార్టీల కు అతీతంగా అందించిన మద్దతు మన గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపించేలా చేస్తుంది మీ అందరి సహకారం వల్ల మన రాజారాంపల్లి గ్రామానికి ప్రత్యేక ఎంపీటీసీ హోదా కలిగిందని గ్రామ ప్రగతికి కీలకంగా నిలుస్తుంది మీ సలహాలు ప్రోత్సాహం ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధికి కొనసాగుతా యని ఆశిస్తూ మరోసారి మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినట్లు మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రాజారంపల్లి మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదులు :32 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల ఫిబ్రవరి 03(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా

కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి నా భూమిని కాపాడండి

- ప్రజావాణిలో బాధితుడి ఫిర్యాదు

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తమకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్న వారినుండి తమ భూమిని రక్షించాలని కోరుతూ ముత్తె సంపత్ కుమార్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో సంపత్ మాట్లాడుతూ రామగిరి మండలం బేగంపేట శివారులోని సర్వే నం.32లో తమకు 6ఎకరాల 28గుంటల వ్యవసాయ భూమి ఉన్నట్లు పేర్కొన్న సంపత్,తమ పక్క పొలానికి చెందిన యజమానులు గొర్ల రాజయ్య,గొర్ల కొమురయ్య,ఎర్ర కనుకమ్మ, కానుగంటి మొగిళి 32గుంటల వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నరని ఆరోపించారు.నకిలీ పాసుపుస్తకాలను సృష్టించి, ధన, రాజకీయ బలంతో కొంతమంది అధికారుల అండతో తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులో సంపత్ పేర్కొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జువ్వాడి

మల్లాపూర్ ఫిబ్రవరి 03 (ప్రజా కలం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలొ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామాభివృద్ధికి కమిటీ ఆధ్వర్యంలో కృష్ణారావు ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో ధ్వజస్తంభ పునర్నిర్మాణ దాత బైరినేని ప్రదీప్ రావు దంపతులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద చారి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, అంతడుపుల నరసయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మోతే రమేష్, ఏనుగు రాజారెడ్డి, నిమ్మల రాజేశం, మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఏనుగు రాజు, బొల్లారం వినోద్, వేములవాడ దేవరాజాం, సిలివేరి రాములు, పిడుగు తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, పెరుమాండ్ల సత్యనారాయణ ,వల్గొండ రాములు, డాక్టర్ బైర ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



స్మారక అడ్లూరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్..

గోదావరిఖని, ఫిబ్రవరి 3: (ప్రజాకలం ప్రతినిధి)

అంతర్గాం మండలం అకెనపల్లి గ్రామంలో కీ.శే. అడ్లూరి బక్కయ్య – జ్యోతమ్మ ల స్మారక అడ్లూరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ అడ్లూరి బాణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ స్మారక పోటీల్లో 20 జట్లు పాల్గొనగా రెండు జట్లు ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు. సోమవారం బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా రామగుండం సి.ఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్.ఐ వెంకట్, వెటర్నరీ డాక్టర్ అడ్లూరి పరిమళ హాజరై మాట్లాడుతూ.. యువకులు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నతంగా ఎదిగి గ్రామానికి తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావాలని, దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉంటుందని యువకులు పెడదారి పట్టకుండా వ్యసనాలకు లోను కాకుండా ఆదర్శంగా నిలవాలని, కనిపించి పెద్ద చేసి గొప్ప స్థాయిలో ఉండేలా కృషి చేసిన తల్లిదండ్రులను స్మరించుకోవడం వారి స్మారకార్థం వాలీబాల్ టోర్నీ నిర్వహించి స్మరించుకోవడం గొప్ప విషయమని గురువులతో పాటు సమాజాన్ని మార్చగల గొప్ప వ్యక్తులు తల్లిదండ్రులని ఒక మాటలో చెప్పాలంటే వాళ్ళు ప్రత్యక్ష దైవాలని పేర్కొన్నారు. అనంతరం విజేతగా నిలిచిన ఆకెన్ పల్లి జట్టుకు విన్నర్ కప్ తో పాటు పదివేల నగదు రూపాయలు, రన్నర్ గా నిలిచిన సుల్తానాబాద్ జట్టుకు రన్నర్ కప్ తోపాటు, ఐదువేల రూపాయలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడ్లూరి బాణయ్య, కరుణాకర్, సుధాకర్, గ్రామ ప్రజలు, క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి

గోదావరిఖని, ఫిబ్రవరి 3: (ప్రజా కలం ప్రతినిధి)

సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాధవ్ అన్నారు. సోమవారం హైదరాబాదులోని టూమర్ రిజల్ట్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ లో సమాచార హక్కు చట్టం 2005 పై రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. మొదటి రోజైన సోమవారం జరిగిన శిక్షణ తరగతుల్లో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టపడడం పరచడానికి, రాష్ట్రంలోని ప్రతి పౌరుడు సమాచార చట్టం హక్కు ద్వారా ఏమేమి సమాచారం పొందవచ్చు తెలుసుకోవడానికి అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అవకాతవకలను సమాచార హక్కు ద్వారా ప్రశ్నించడానికి ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఈ హక్కులు ఉపయోగపడతాయని అని తెలిపారు. ఈ హక్కులను సాధించడానికి ప్రతి పౌరుడు కూడా విధిగా సమాచార హక్కు గురించి తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కంపెనీలో పనిచేసిన ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల లకు సంబంధించిన రావాల్సిన గ్రాడ్యుటి పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, సెటిలింగ్

అలవెన్స్ తదితర చెల్లింపులపై సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చు అని పేర్కొన్నారు. కార్మికులకు సంబంధించిన గృహ వసతి, ప్రమోషన్ పాలసీ బదిలీలు, తదితర విషయాల్లో కూడా ప్రశ్నించే విశృత అధికారము ఈ సమాచార హక్కు చట్టానికి ఉందని తెలిపారు. ఈ విషయాలపై అవగాహన పెంచుకోవడానికి నిర్వహించిన రెండు రోజులపాటు శిక్షణ తరగతుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ డిపార్ట్మెంట్లు చెందిన ఉద్యోగులు అధికారులు అదేవిధంగా మంచిర్యాల రామగుండం, హైదరాబాదు ప్రాంతాల నుంచి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున ఆళవందార్ వేణుమాధవ్ రాళ్ల బండి రాజన్న, పెద్దపల్లి కోటిలింగం, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రామగుండాన్ని పర్యాటక కేంద్ర ఏర్పాటుకు కృషి చేస్తా..

- 108 అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మిస్తా

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

రామగుండం, ఫిబ్రవరి 3: (ప్రజా కలం ప్రతినిధి)

ఇతిహాస ప్రాముఖ్యత కలిగిన రాముని గుండాల కొండను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తానని, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. రాముని గుండాల కొండపై ఇటీవల వెలసిన హనుమాన్ విగ్రహం వద్ద. వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం. అయన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మానానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించి మాట్లాడారు. 1800 ఏళ్ల నాటి పురాతన ఆంజనేయుని విగ్రహం స్వయంబు వెలువటం మన అదృష్టమని. రాముని గుండాలకొండపై సీతమ్మ నివాసం ఉన్న చారిత్రాత్మక నేల అని. కొండగట్టు. యాదగిరి గుట్ట. కోటిలింగాల, కాళేశ్వరం లాగా. రామగుండం సైతం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో రామగుండానికి పూర్వ వైభవం తెస్తానన్నారు. రాజకీయ. కుల, మతాళకతీతమై ఒకరినొకరు గౌరవించుకునే సాంప్రదాయమున్న రామగుండం అని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో బొందలగడ్డగా మారిన రామగుండం, అంజనేయ స్వామి దయతో నియోజకవర్గానికి 400 కోట్ల నిధులు సమాకురాయని. దేశానికే వెలుగులు నింపి చీకటి మయమైన ఇక్కడ ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 2400 మెగావాట్లు. రామగుండం పట్టణంలో బీ ధర్మల్ స్థానంలో నూతన విద్యుత్ కేంద్రం ఆంజనేయ స్వామి దయ, కరుణా, కటాక్షాలతో త్వరలో ఏర్పడబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. భక్తులు పాల్గొన్నారు.

అప్పుల బాధ భరించలేక ఫ్యానుకు చున్ని తో ఉరి వేసుకుని మృతి చెందిన సాగర్

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై ఆర్ ఉమాసాగర్

ఎండపల్లి, ఫిబ్రవరి 03 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం అంబారిపేట గ్రామానికి చెందిన మృతుడు అల్లే సాగర్ తండ్రి చంద్రయ్య వయసు 28 సంవత్స రాలు కులం యాదవ అను అతని కి గత మూడు నెలల క్రితం వివా హం అయింది మృతుని తండ్రి అయిన అల్లె చంద్రయ్య గత నెల రోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్ళినాడు మృతుని పెళ్లికి మరియు మృతుని తండ్రి గల్ఫ్ వెళ్ళుటకు 5 నుండి 6 లక్షల రూపాయల వరకు అప్పు అయింది అట్టి అప్పులు ఎలా తీర్చేదని మృతుడు తరచుగా కుటుంబ సభ్యులకి మరియు గల్ఫ్ లో ఉన్న తండ్రికి చెప్పుతు బాధ పడేవాడు, అదేవిధంగా తేదీ 02.02.2025 ఆదివారం రోజున సాయంత్రం సుమారు 5:30 గంటలకు అప్పుల బాధతో మృతుడు మనస్థాపం చెంది జీవితం పై

విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్ కు చున్నితో ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని తండ్రి అల్లె చంద్రయ్య ఈరోజు గల్ఫ్ నుండి వచ్చిఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

క్యాన్సర్ నిర్మూలానికి అందరూ కృషి చేయాలి

- సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు పిలుపు

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 3 (ప్రజా కలం) కోర్టు ఆవరణలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ రాకుండా చర్యలు తీసుకుని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని కల్తీ వస్తువులు కూడా వాడవద్దని నాణ్యమైన ఆహార విషయంలో పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, డాక్టర్ అంజిత్ రెడ్డి ,ఉపాధ్యక్షులు రాంబాబు, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, వడ్డేపల్లి శ్రీనివాస్, ఓజ్జల శ్రీనివాస్, మోహన్ రెడ్డి, స్రవంతి, శంకర్ రెడ్డి, కే శ్రీనివాస్, రాజేందర్, సుధాకర్, శంకర్, రాందాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి మార్కెట్ లో పసుపు కొనుగోళ్లు ప్రారంభం

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 3 (ప్రజా కలం) వ్యవసాయ మార్కెట్లో సోమవారం ట్రేడర్స్ చే పసుపు కొనుగోళ్లు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పుల్లూరి నవీన్, సంగు గంగాధర్,అనంత రెడ్డి, రైతులు, కొనుగోలు దారులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరండి..

- అధ్యాపకుల ప్రచారం

జగిత్యాల ఫిబ్రవరి 03 (ప్రజాకాలం జిల్లా ప్రతినిది): రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరడానికి అధ్యాపకులు ప్రచార కార్యక్రమం నిర్వహించాలనే సదుద్దేశ్యంతో నేడు తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్ రెడ్డి జగిత్యాల మహిళా, ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సందర్శించి అధ్యాపకులకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు అర్హులైన అధ్యాపకుల బోధనలో అన్ని మౌలిక సదుపాయాలతో వెలసిల్లుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థినీ విద్యార్థులు చేరడానికి అందరూ అధ్యాపకులు ప్రచార కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇందుకు కార్యాచరణ రూపొందించుకొని మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, మోడల్ స్కూలు జూనియర్ కళాశాలలో, కస్తూర్బా జూనియర్ కళాశాలలను సందర్శించాలన్నారు. గతంలో సంఘం ప్రచార కార్యక్రమం వలన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 25 వేల నుండి 62 వేల వరకు పెరిగిందని, మరింత కృషి చేస్తే ప్రభుత్వ కళాశాలలకు మహర్దశ చేకూరుతుందన్నారు. తమ వంతు బాధ్యతగా అందరూ అధ్యాపకులు ఇందుకు కృషి చేయాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ప్రచారం కోసం గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సంఘ అధ్యక్షులు డా. ఏ. శ్రీనివాస్, లేడీ సెక్రటరీ సంగీత రాణి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు కె రామకృష్ణ , టి. శ్రీనివాస్, జి. చంద్రయ్య, వి. వరప్రసాద్,ఎన్. వాసవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం

మల్లాపూర్ ఫిబ్రవరి 03 (ప్రజా కలం ప్రతి నిధి)

రేగుంట గ్రామంలో బైరినేని ప్రదీప్ రావ్-కవిత దంపతులు వారి కుమార్తె అమృత (చిన్మయి) ల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి

ధ్వజస్థంభ ప్రతిష్టాపన, యంత్రస్థాపన, అష్ట భలిహరణం, పూర్ణ హుతి, అన్నదానం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడు దేవాలయాలలో మకర తోరణ ప్రతిష్టా కార్యక్రమాలను ధర్మపురి వేద పండితుల చే అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో..గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రూ.1.50కోట్లతో పవర్ ట్రాన్స్ ఫార్మర్ :ఎస్ఈ

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా కలం)వేసవిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు నిజామాబాద్ విద్యుత్ శాఖ ఎస్ఈ రాపల్లి రవీందర్ తెలిపారు. ఒక సబ్ స్టేషన్లో అంతరాయం ఏర్పడితే మరో సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేసే విధంగా రూ. 1.50కోట్లతో 12.5 పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. ఇందు కోసం నిన్న నిజామాబాద్ పవర్ హౌస్ లోని సబ్ స్టేషన్లో ఒక పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:కలెక్టర్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా కలం)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిజమాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను 141 అర్జీల రూపంలో అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

2.5 కేజీల గంజాయి పట్టివేత..!

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 ప్రజా కలం

అక్రమంగా తరలిస్తున్న 2.5కేజీల గంజాయి నీ పట్టుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ఘటన నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేట్ మండల పరిధిలోని వెల్మల్ చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిజామాబాద్ నుంచి నందిపేట్ వైపు ద్విచక్ర వాహనం పై వస్తున్న షేక్ ఆఫ్రోజ్, షేక్ మెహబూబ్ లను పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద 2.5 కేజీల గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. అనంతరం వారిని విచారణ చేపట్టగా నిజామాబాద్ నుంచి తీసుకొచ్చి నంది పేట్ పరిధిలో ఆ గంజాయిని ఇతరులకు విక్రయిస్తున్నారని తెలిపారు. వారి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు..

వేదాలు ఎన్ని ఉన్నా మానవాళికి ఆయుర్వేదమే మిన్న

శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మఠం విరూపాక్ష స్వామిజీ

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 03

వేదాలు ఎన్ని ఉన్నా కానీ మానవాళికి ఆరోగ్య ప్రధాయు ఆయుర్వేదమే అని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ విరూపాక్ష స్వామీజీ సోమవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ను కలుసుకున్న సందర్భంగా అన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని తదుపరి మంత్రోచ్చరణ లిఖిత వస్త్రాన్ని జమాల్ ఖాన్ మెడలో వేసినారు. జమాల్ ఖాన్ సేవలను తాను మీడియా మాధ్యమాల ద్వారా చూసి చాలా ఆనందం కలిగిందని మానవసేవయే మనిషికి మాధవ సేవ అని నేటి సమాజంలో వ్యక్తిగత స్వార్థంతో మనిషి తన చుట్టూ వలయం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నాడని సాటి మానవుడికి సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండటం లేదని ఈ సందర్భంగా అన్నారు. మనిషిని మనిషి ప్రేమించటం దయాగుణం కలిగి ఉండటం, దీనుల పట్ల జాలి కరుణ చూపి ఎంతో కొంత వితరణ చేస్తూ తను భూమిపై జన్మించినందుకు ఒక సార్థకత కలిగి ఉండాలన్నారు. జమాల్ ఖాన్ ప్రజాసేవలో చూశానని ఆయన ఆత్మీయత ప్రేమతో పలకరింపు పేదలకు వెన్ను తట్టి నేనున్నానని ధైర్యం చెప్పే వ్యక్తి జమాల్ ఖాన్ అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు వృద్ధులకు నిర్వాసితులకు పేదల పెళ్లిళ్లకు పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అగ్ని ప్రమాద బాధితులకు ఇంటి యజమానులు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆసరాగా ప్రత్యక్ష దైవముల వెళ్లి ఆర్థిక సహకారం అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. తాను ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరెందరికో తాను సహాయాలు అందించాలని భగవంతుని కోరుతున్నానని తెలిపారు.

ఊషన్నపల్లి పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 03:(ప్రజాకలం ప్రతినిధి) మండలం ఊసన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చైతన్య స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ వారు 50 లీటర్ల కెపాసిటీ గల ప్లాంటును సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. అనంతరం పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ మిషన్ ను అమర్చగా,దానిని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ ప్రారంభించారు.ప్రతిరోజు పాఠశాల పిల్లల తాగునీటి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య,అమృత సురేష్ కుమార్ రెండు క్యాన్ల మినరల్ వాటర్ ను అర కిలోమీటర్ దూరంలోని మినరల్ వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి తీసుకొస్తున్నారు.పాఠశాలలో పిల్లలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీనిని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య దాతల ద్వారా పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను తీసుకురావాలని నిర్ణయించారు.కొంతకాలంగా దాతల కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలో ఊషన్నపల్లి గ్రామానికి చెందిన మంద శ్రీనాథ్ హైదరాబాదులోని సిబిఐటి కాలేజీలో సాంకేతిక విద్యనభ్యసిస్తున్నాడు.కాలేజీకి అనుబంధంగా ఉన్న చైతన్య స్పందన అనే స్వచ్ఛంద సంస్థలో అతడు సభ్యుడుగా పనిచేస్తున్నాడు.పాఠశాలలో పిల్లల త్రాగునీటి కొరత గురించి చెప్పగానే మంద శ్రీనాథ్ స్పందించారు.తమ సంస్థ ద్వారా ఊషన్నపల్లి పాఠశాలకు 50 లీటర్ల సామర్థ్యం గల మినరల్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఇప్పించుటకు

సమ్మతించారు.సోమవారం ఆయన తన బృంద సభ్యులతో కలిసి పాఠశాలకు వచ్చి మినరల్ వాటర్ ప్లాంట్ మిషన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లకు అందజేశారు.అనంతరం ఈ మిషన్ ప్లాంట్ ను పాఠశాలలో అమర్చగా,శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ దీనిని ప్రారంభించారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు.ప్రభుత్వ పాఠశాలలు గ్రామంలోని ప్రజలందరివి అని, వాటిని అభివృద్ధి చేయడానికి,పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్ ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్,సిబిఐటి చైతన్య స్పందన సంస్థ తరపున మంద శ్రీనాథ్,అనిల్,బృందం సభ్యులు,ముసుకు మధుకర్,పిల్లల తల్లిదండ్రులు,పలువురు పాల్గొన్నారు.

గాయత్రి విద్యానికేతన్ లో సామూహిక అక్షరాభ్యాసం

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

వసంత పంచమిని పురస్కరించుకుని సోమవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురు బాలబాలికలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులు శ్రీ ప్రవీణ్ సిద్ధాంతి వేద మంత్రోచ్చారణల చేత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం.అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత,విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు.

సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు,కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఆరాధిస్తారని,అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారని,సరస్వతి ఆరాధన వల్ల వాక్షుద్ధి కలుగుతుందని,అమ్మ కరుణతో సద్బుద్ధినీ పొందుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున అక్షర శ్రీకారం చేస్తే పిల్లల జీవితాల్లో సరస్వతీ దేవి ఆశీస్సులు ఉంటాయనే నమ్మకంతో గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 60 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ మాత ఆశీర్వచనం తీసుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ,విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు

రక్తదాన శిబిరం నిర్వహణ - గురువులకు ఘన సన్మానం

కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 03: (ప్రజాకలం ప్రతినిధి)నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కాల్వశ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సరస్వతి మాత విగ్రహానికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించి,పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు.వారికి పాదపూజ చేశారు. నాంది చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కొల్లూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు,ట్రస్టు సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సమయాన పూర్వ విద్యార్థులు తమ గురువులను ఆహ్వానించి,వారికి ఘన సన్మానం చేశారు.అమితమైన ప్రేమాభిమానాలతో గురువులకు పాదాభివందనం చేశారు.నిరుపేదలకు బట్టలు పంపిణీ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 1992-1993 కాలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాల్వశ్రీరాంపూర్ లో చదివిన

విద్యార్థినీ,విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. నాంది చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కొల్లూరి హరిప్రసాద్,మాజీ జెడ్పిటిసి సభ్యుడు వంగల తిరుపతిరెడ్డి ఇతర నాయకులు మాదాని నతీష్,కరుణాకర్ రావు,ఎం.డి ఇబ్రహీం,సాగర్,దేవయ్య,నాంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,యువకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆరు గ్యారంటీ లతో రైతులను అరిగోస పెడుతున్నారు

- నవాబుపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతమోళ్ల దయాకర్ రెడ్డి

వికారాబాద్ ఫిబ్రవరి 03(ప్రజాకలం ప్రతినిధి)

రైతు సంక్షేమమే ధ్యేయంగా పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంతమోల్లా దయాకర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నవాబుపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతు వ్యతిరేక ప్రభుత్వనికి బుద్ధి చెబుదామని రైతుకు చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 05 న రైతు దీక్ష చేపడుతామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ రైతు సంక్షేమాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నట్టేట ముంచుతోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.రైతు భరోసాను నమ్ముకొని రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు సమస్యలను కాంగ్రెస్ గాలికొదిలేసిందన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి, సలహాదారు విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్,పురుషోత్తం చారి, జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి జగన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మాణిక్ రెడ్డి, ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,ఎస్సి సెల్ కావాలి రాజు,బీసీ సెల్ శ్రీకాంత్ గౌడ్, కార్యనిర్వహణ అధికారి మాణిక్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఇబ్రహీం, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాక్టికల్స్,ఒకేషనల్ పరీక్షలు ప్రశాంతం

- ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)పెద్దపల్లి జిల్లాలో 33 కేంద్రాలలో బాటని,ఫిజిక్స్,కెమిస్ట్రీ,ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో సోమవారం జరిగిన ప్రాక్టికల్ పరీక్షలో 370 మంది విద్యార్థులకు గాను 367 మంది విద్యార్థులు ఒకేషనల్ ఎగ్జామ్ కు గాను 780 మంది విద్యార్థులకు గాను 716 మంది విద్యార్థులు ఉదయం హాజరు కాగా మధ్యాహ్నం జరిగిన పరీక్షలో ప్రాక్టికల్స్ కు 204 మంది విద్యార్థులకు గాను 203 మంది విద్యార్థులు ఒకేషనల్ ఎగ్జామ్ కు 686 మంది విద్యార్థులకు గాను 640 మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

అందరికీ నాణ్యతమైన సమాన విద్య అందించాలి

- శాస్త్రీయ విద్యా విధానం కై పోరాడుదాం

- పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ రాజేష్

- జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ సన్నీ

పెద్దపల్లి,ఫిబ్రవరి 03:(ప్రజాకలం ప్రతినిధి)అందరికీ నాణ్యతమైన సమాన విద్య అందించాలని శాస్త్రీయ విద్యా విధానం కై పోరాడుదామని పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ సన్నీ లు అన్నారు. 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలను సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ సన్నీలు మాట్లాడుతూ.జార్జి రెడ్డి స్థాపించిన పి డి ఎస్ యు ఆశయదారిలో అమరవీరుల ఆశయాల కోసం సమా సమాజ నిర్మాణం కోసం శాస్త్రీయ విద్యా విధానంపై పోరాడుతామన్నారు.విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఉన్న సమస్యల పరిష్కార దిశగా పోరాడుతామని ప్రభుత్వాల నిర్బంధానలకు తలవంచమన్నారు. ఈ కార్యక్రమంలో రామ్,మహేష్,శ్రీనివాస్,సిద్ధార్థ్,అరవింద్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విస్డం స్కూల్లో వైభవంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

రాయికల్ ఫిబ్రవరి 03 (ప్రజా కలం ప్రతినిధి) మాఘ శుద్ధ పంచమి సరస్వతీ మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విస్డం హైస్కూల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు మరింగంటి రామకృష్ణమాచార్యులు విద్యార్థులందరిచే సరస్వతి మాత ప్రార్థన,అష్టోత్తర శతనామాలు పలికిస్తూ ఉత్తమ విద్యా ప్రాప్తి కోసం సంకల్పం చేయించారు. ఓం శ్రీ సరస్వత్యై నమః అంటూ నూతన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం నుండి వచ్చిన పలక, లడ్డు ప్రసాదం, మంగళాక్షతలు విద్యార్థులకి వారి తల్లిదండ్రులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదితారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షునిగా కులచారి దినేశ్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా కలం)

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కులచారి దినేశ్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి డా.కాసం వెంకటేశ్వర్లు ఓ ప్రకటన జారీ చేశారు. ఇటీవల జరిగిన సంస్థాగత ఎన్నికల సందర్భంగా దినేశ్ కులచారి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆయన రెండోసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. తనకు రెండోసారి అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులు కిషన్ రెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆ సమయాల్లో ప్రజలకు అండగా నిలవాలి: కలెక్టర్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా కలం)అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలువాలని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ వాలంటీర్లకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు 'ఆపద మిత్ర' కార్యక్రమం పేరిట సోమవారం న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసిన దగ్గుల నాగిరెడ్డి, లచ్చిరెడ్డి..

తల్లాడ ఫిబ్రవరి 3(ప్రజాకలం న్యూస్): జనగామ జిల్లా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డిని తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడా లచ్చిరెడ్డి కలిశారు. సోమవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో బంధుత్వం ఉండటంతో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

శేషగిరిరావు విగ్రహానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే సంద్ర

- భారీగా హాజరైన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

తల్లాడ, ఫిబ్రవరి 3 (ప్రజా కలం న్యూస్): తల్లాడ మండలం మిట్టపల్లి సెంటర్ లో ఖమ్మం డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ రాయల వెంకట శేషగిరి రావు విగ్రహా నిర్మాణ పనులకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన రాయల వెంకట శేషగిరి రావు సేవలను కొనియాడారు. అనంతరం వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి దుగ్గి దేవర వెంకట్ లాల్, తల్లాడ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యకులు గరిడేపల్లి వెంకటేశ్వరావు, పార్టీ జోనల్ ఛైర్మెన్ లు దిరిశాల దాసురావు, కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, మాజీ సర్పంచులు, మువ్వా మురళీ, కృష్ణార్జున రావు, శేఖర్ బాబు, శివారెడ్డి, వనిగండ్ల అశోక్, వరపర్ల ఉదయ్, సొసైటీ డైరెక్టర్ లు, మాజీ ఎంపీటీసీ ఆదూరి శ్రీను, ముత్తరెడ్డి, పాపులు, రఘు , నారపోగు జమలయ్య, చల్లా వెంకటేశ్వరావు, మాగంటి నాగులు, పార్టీ యువజన నాయకులు చలపతి రెడ్డి, సంగసాని శ్రీను, పమ్మి కృష్ణారావు పాల్గొన్నారు.

ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన రవీందర్ చారికి శుభాకాంక్షలు తెలిపిన సిఐ నవీన్ కుమార్, ఎస్సై అరుణ్ కుమార్

వికారాబాద్ ఫిబ్రవరి 03(ప్రజాకలం ప్రతినిధి) నవాబుపేట్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జమిందార్ రవీందర్ చారి ఏఎస్సైగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా సోమవారం మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్,నవాబుపేట్ ఎస్సై కే అరుణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా అంచలంచెలుగా ఎదిగి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు. వారితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రి లో ఘనంగా అక్షరాభ్యాసం

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిప్రవరి 03: భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవాస విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం అత్యంత వైభవంగా నిర్వహించినారు. మాఘసుద్ధ పంచమి రోజున శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా 82 మంది చిన్నారులు వారి తల్లిదండ్రులతో అక్షరభ్యాసం చేయించుకున్నారు. అమ్మవారికి అభిషేకము సరస్వతి హెూమం ఘనంగా నిర్వహించినారు. సుమారుగా 500 మంది పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలు అతిథులను పిల్లల తల్లిదండ్రులు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రాంత సైక్షనిక ప్రముక్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ సైక్షనిక ప్రముక్ శ్రీ వాసవి, హైదరాబాద్ భాస్కర్ రావు, సిటీ కేబుల్ కోడూరు సత్యనారాయణ,మువ్వా తనయంతి, వరలక్ష్మి చైర్మన్ పౌల్రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్, కమలా రాజశేఖర్, అన్నపూర్ణ, లలిత, రాజ శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా రమాదేవి ఎంఈఓ, ఆవుల సుబ్బారావు, ఎం,గీత తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసిని బాధితురాలికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు

మధిర ఫిబ్రవరి 3(ప్రజా కలం న్యూస్)

మధిర నియోజకవర్గం లో ఈరోజు ఆత్కూరు గ్రామంలో కిడ్నీ వ్యాధితో షేక్ చిన్న నాగేంద్రమ్మ భాగ్యప్ప అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సచేయించు కోవడం కోసం ఆర్థిక స్థోమత లేక తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క ఎల్ఓసి కోసం ఆత్కూరు గ్రామానికి చెందిన షేక్ చిన్న నాగేంద్రమ్మ, వైఫ్ ఆఫ్ లేటు భాగ్యప్ప. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా దరఖాస్తు చేసుకోగా మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి బాధితురాలికి 1,20,000 రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయడం జరిగింది. ఈ మంజూరు పత్రాన్ని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మల్లు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలియజేసినారు

ఆత్కూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లెపోగు సత్యానందం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మీనుగు చైతన్య కాంగ్రెస్ నాయకులు దూదేకుల హైదర్ సాహెబ్ పిక్కిలి పుల్లయ్య, పెగళ్లపాటి రామచంద్రరావు, అంకె విజయ్, షేక్ భాస్కరరావు అందజేయడం జరిగింది.

బండి సంజయ్, కిషన్ రెడ్డి తమ కేంద్రమంత్రి పదవులకు రాజీనామా చేయాలి

ప్రజాకలం ప్రతినిధి మణుగూరు ఫిబ్రవరి 03:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అంబేద్కర్ సెంటర్లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం సాధారణ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపినందుకు పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు లి , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బిజెపి కేంద్ర ప్రభుత్వంపై భారీ నిరసన తెలియజేశారు ఈ నిరసనలో భాగంగా లిఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలుగింటి కోడలు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్ర అభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకి కేటాయించి నట్లుగా ఉందని తెలంగాణ సహా కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలపై బిజెపి చూపిస్తున్న వివక్ష రాజకీయ కక్షలు ఈ బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం అన్నారు రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎమ్మెల్యేలు ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారని నేడు తెలంగాణకు కేంద్ర మొండి చేయి చూపించిందని మండిపడ్డారు తెలుగువారి ఆకాంక్షలకు తెలుగు నేల అభివృద్ధికీ మొండి చేయి చూపించారని ఈ బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసమే ఉన్నట్టుగా ఉందన్నారు తెలంగాణ అంటే బిజెపికి పిచ్చి ఉద్దేశం అని విమర్శించారు తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేలేని ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి దండగ

సిగ్గుచేటు అని తక్షణమే రాజీనామా చేయాలని తెలియజేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , బూర్గంపాడు మండల అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి , కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,కరకగూడెం మాజీ జెడ్పిటిసి పోలేబోయిన శ్రీవాణి , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నాగమణి ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలబడతా..

- టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు భక్కని నర్సింహులు నందిగామలో భూదాన్ భూముల కోసం పేద రైతుల ధర్నాలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ బక్కని

(నందిగామ ఫిబ్రవరి 3 ప్రజాకలం ప్రతినిధి):

భూమి. బుట్టలేని నిరుపేదలకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాడుతానని టిడిపి జాతీయ పోలీట్ బ్యూరో సభ్యులు. షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు స్పష్టం చేశారు. నందిగామ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నందిగామ గ్రామంలో 1975లో భూదాన్ చేసిన భూమి పట్టపొందిన దళిత రైతులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బాక్కని నర్సింహులు ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. భూమికోసం.భుక్తి కోసం.వేట్టి చాకిరి చేసి విముక్తి కోసం నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం ఆనాడు ఆచార్య వినోబా భావే భూదానోద్యమాన్ని లేవనెత్తరని గుర్తు చేశారు. ప్రజలకు మేలు చేసే పనులు మాన స్వార్థం కోసం చెరువులు.కుంటలు. బండ్ల బాటలుగా. ప్రభుత్వ భూములు కబ్జా చేయడం దుర్మార్గమన్నారు. వ్యవసాయ సాగు భూములన్ని వెంచర్లకు అమ్ముతూ ప్రైవేటు పరం చేయడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నందిగామలో ధర్నా చేస్తున్న బది దుతులకు అండగా నిలబడి వారికి న్యాయం జరిగేవరకు అండగా నిలబడతనని తెలిపారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ టీడీపీ కన్వీనర్ వెంకటేష్ గౌడ్ .రాజేంద్ర నగర్ పార్లమెంటు సభ్యులు రాఘవులు. బాధిత రైతులు కవాలి శ్రీనివాస్ .అలువల వెంకటయ్య .బొంగుపల్లి జంగయ్య . సివగాళ్ళ పోచమ్మ .యాదమ్మ . సబిత . అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం ఫిబ్రవరి03(ప్రజా కలం న్యూస్)

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ

గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన చింతూరు డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు

పజాకలం ప్రతినిధి చింతూరు డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 03 : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ వ్యాయమ ఉపాధ్యాయులు అసోసియేషన్ వారిచే జిల్లా స్థాయి గేమ్స్ మరియు స్పోర్ట్స్ సెలక్షన్ కాకినాడ జరిగిన సెలక్షన్ లో చింతూరు జోన్ (ఎటపాక, చింతూరు వర రామచంద్రపురం, కూనవరం మండలల)అన్ని యాజమాన్యల పాఠశాలల వ్యాయామలి ఉపాధ్యాయులు 1)యస్. నాగిరెడ్డి పీడీ ఏ ఎచ్ ఎస్ నల్లకుంట ఏటపాక మండలం అథ్లెటిక్స్ లో షట్ ఫుట్ ,జావలిన్ త్రో 2)బి. రమేష్ పీడీ ఏ ఎచ్ ఎస్ సున్నం వారి గూడెం వీ ఆర్ పురం మండలం అథ్లెటిక్స్ లో షట్ ఫుట్ ,జావలిన్ త్రో , లాంగ్ జంప్ 3)యస్. వెంకటేష్ పీడీ ఏ ఎచ్ ఎస్,రేపక కూనవరం మండలం అథ్లెటిక్స్ లో జావలిన్ త్రో 4) బి. వెంకటేష్ పీడీ ఏ ఎచ్ ఎస్ పోచవరం వీ ఆర్ పురం మండలం క్రికెట్,5)కె. రమేష్ పీడీ ఏ జి ఎచ్ ఎస్ సోములగూడెం వీ ఆర్ పురం మండలం 6)యస్. ప్రసాద్ పీడీ లి లినరసింహపురం చింతూరు మండలం ఫుట్ బాల్,7)యస్ మురళి పీడీ ఏ ఎచ్ ఎస్ తులసిపాక చింతూరు మండలం ఫుట్ బాల్ 8) బి. వెంకటేష్ పీ ఈ టీ ఏ హెచ్ ఎస్ కే. యన్ పురం ఎటపాక మండలం ఫుట్ బాల్ 9)కే. గంగాభవాని పీ ఈ టీ ఏ జి ఎచ్ ఎస్ బొడ్డుగూడెం చింతూరు మండలం వాలీ బాల్ లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ ఫిబ్రవరి 08 నుండి 10 వరకు ఏ పీ పీ ఈ టీ స్ %ఉ% ఎస్ ఏ (పి ఈ

)లిఅసోసియేషన్ అమరావతి ఆంధ్ర ప్రదేశ్ సెమినార్ కమ్ స్పోర్ట్స్ మీట్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్, కాకినాడ వేదికల్లో ఆర్గనైజ్డ్ బై ఆంధ్ర ప్రదేశ్ వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ కాకినాడ తూర్పుగోదావరి జిల్లా వారు నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్ కం స్పోర్ట్స్ మీట్ కు పాల్గొనుచున్నారు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011న జరిగి ఉన్నాయి. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదే మొదటిసారి వ్యాయామ ఉపాధ్యాయుల సెమినార్ మరియు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ కి పాల్గొంటున్నారు. ఎంపికైన చింతూరు డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షులు బొర్ర. రమేష్ చింతూరు డివిజన్ స్కూల్ గేమ్స్ అధ్యక్షులు అపక రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నారు.

42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్

మధిర ఫిబ్రవరి 3(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.కరీంనగర్లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు.కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్ రెజ్లింగ్ షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్థానంలో భద్రాద్రి జోన్ నిలిచింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .ఇదే క్రీడస్ఫూర్తిలో జాతీయ స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు.పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఓత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి,విజయబాబు, ఏసీపీ ఏఆర్ నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

ఇండ్లు కాలిపోయిన కుటుంబాలకు చేయూతనిచ్చిన ఎటపాక మండల వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 03

ఎటపాక మండలం నల్లకుంట పంచాయతీలోఊయిక ఇరమయ్య, తెల్లం రాములమ్మ లు నివాసం ఉంటున్న ఇల్లు నిన్న సాయంత్రం పూర్తిగా

అగ్నికి ఆహుతి అవ్వడం జరిగింది. కళ్ళ ముందు ఇల్లు కాలిపోవడంతో చేసేదేమీ లేక నిరాశ్రయులై కట్టుబట్టలతో బయటకు రావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు స్పందించి గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సహాయ సహకారాలతో, ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నేతృత్వంలో ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబాలకు బియ్యం,, నిత్యవసర సరుకులు, మరియు నగదును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట రామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, మండల యువజన నాయకుడు ముత్తిపోయిన రాము, ధార రవి కోడూరి నవీన్ ధారా రమేష్,కురసం రాజశేఖర్ తెల్లం నారాయణ, సర్పంచ్ తెల్లం రావులమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

కరాటే పోటీల్లో దుబ్బాక మిరుదొడ్డి పట్టణ విద్యార్థులు సత్తా

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 03.

రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు 10 గోల్డ్ మెడల్స్, 9 సిల్వర్ మెడల్స్, 1 బ్రాన్జ్ మెడల్ సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు,

అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. వరల్డ్ నకాయమ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర సాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పలు రాష్ట్రాల నుంచి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ ఐశ్వర్య, సిరివెన్నెల, జ్ఞాన శ్రీ, శృతి, రిచిత గోల్డ్ మెడల్స్. సౌమ్య, శ్రీ నిత్య, విహాన్ సిల్వర్ మెడల్స్ . మిరుదొడ్డి మోడల్ మోడల్ స్కూల్ హర్షిత గోల్డ్ మెడల్ దుబ్బాక ఎం పి పి ఎస్ స్కూల్ అక్షిత, భవ్య శ్రీ గోల్డ్ మెడల్స్. అక్షయ, చరణ్ సిల్వర్ సిల్వర్ మెడల్స్, సరస్వతి గ్లోబల్ స్కూల్ అర్చన గోల్డ్ మెడల్, చైతన్య సిల్వర్ మెడల్. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అర్చన సిల్వర్ మెడల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనోజ్ తేజ సిల్వర్ మెడల్, గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్, మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్. ఋషి విద్యాలయం శ్రేయస్స్ బ్రాన్జ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ బ్రాన్జ్ మెడల్ సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ లచ్చ పేట మోడల్ స్కూల్ బుచ్చిబాబు, మిరుదొడ్డి మోడల్ స్కూల్ అర్చన ప్రియదర్శిని, జెడ్ పి హెచ్ ఎండి జమీర్, సరస్వతి గ్లోబల్ స్కూల్ వెంకట్ రెడ్డి అలానే పలు ప్రిన్సిపల్స్ అలానే రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, దూదేల సురేందర్ సుబ్బు అభినందించారు.

ఖబర్దార్ సబితా ఇంద్రారెడ్డి మాట్లాడే తీరు మార్చుకోవాలి

ప్రభుత్వ భూములు ఎన్ని కబ్జా చేశారో మీ అనుచర్ల అవనీతి అందరికీ తెలుసు

కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించే నైతిక హక్కు సబితమ్మకు లేదు

బడంగ్ పేట కంటెస్టెడ్ కార్పొరేటర్ నవార్ మల్లారెడ్డి

బడంగ్పేట్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి

బాలాపూర్, ఫిబ్రవరి 03, (ప్రజా కలం)

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నవారు మల్లారెడ్డి

ఖబర్దార్ సబితా ఇంద్రారెడ్డి మాట్లాడే తీరు మార్చుకోవాలని బడంగ్ పేట కంటెస్టెడ్ కార్పొరేటర్ నవార్ మల్లారెడ్డి,బడంగ్పేట్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు.సబితా ఇంద్రారెడ్డి మా కాంగ్రెస్ నాయకులపై పద్ధతిగా మాట్లాడితే మంచిది కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవ్వారు మల్లారెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నవార్ మల్లారెడ్డి, బడంగ్పేట్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి లు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బడంగ్పేట్ కార్పొరేషన్ లోని 26వ డివిజన్ లో ఆదివారం ఉదయం మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి శ్రీ శ్రీ హోమ్స్ లో పర్యటించారు. కాలనీవాసుల డబ్బులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే అంతకు ముందు బడంగ్పేట్ మేయర్ ప్రారంభించిన జిమ్మును రెండవసారి ప్రారంభించడానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వచ్చారు. వాటితో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు అన్నారు. శ్రీశ్రీ హోమ్స్ కాలనీలో మాజీ మంత్రి నీతిమాలిన రాజకీయం మాట్లాడడం సబబు కాదని వారు ఏద్దేవ చేశారు. సభ్యత సంస్కారం లేకుండా మా మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని నాకంటే 60 వేల ఓట్లు తక్కువ వచ్చిన వాడికి నా మీద ఓడిపోయిన వానికి ఎస్ డి ఎఫ్ నిధులు ఎలా ఇస్తారు. అనే భాషను మాట్లాడడం మీకు సబబు కాదని మా నాయకుడిని విమర్శించే హక్కు మీకు లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఫండ్స్ ఎవరు తెస్తే మీకేంది కార్పొరేషన్ లోని డివిజన్లు అభివృద్ధి ముఖ్యం అని వారు తెలిపారు.ఆల్మాస్గూడలో గ్రీన్ జోన్ సమస్య ఉండడంతో ఎమ్మెల్యే ఎలక్షన్స్ సమీపించడంతో అల్మాస్గూడ డివిజన్ల ఓట్లు టిఆర్ఎస్ పార్టీకే పడాలని గ్రీన్ జోన్ ఎత్తివేసామని నామమాత్రం జీవో తీసుకొచ్చి సంబరాలు చేసుకున్నారని వారు తెలిపారు. అంతకుముందు ఐదు సంవత్సరాలు మంత్రిగా ఉండి ఎంత అభివృద్ధి చేశావో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. మీ అండదండలతో మీ అనుచరులు సుందరీకరణ పేరుతో పార్కులు, చెరువులలో ఎంత సంపాదించారో ప్రభుత్వ భూములు, ఎన్ని కబ్జా చేశారో మీ అనుచర్ల అవనీతి భాగవతాలు అందరికీ తెలిసిన విషయమే, తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి భాగోతాల కారణంగా ప్రజలు మిమ్ములను మీ పాలను విసుగెత్తి మీకు తగిన గుణపాఠం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. ఈ ప్రభుత్వం ప్రజల పాలన ప్రజల వద్దకే పాలకులు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొని మా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ఓర్వలేక సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్ ముందు బీజేపీ పార్టీపై కాంగ్రెస్ పార్టీ నిరసన ధర్నా

కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టిపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి

బాలాపూర్, ఫిబ్రవరి 03, (ప్రజా కలం)

ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమంలో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాధాన్యత మన రాష్ట్రానికి ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా నిధులు తీసుకురావడంలో విఫలం అయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పోరుకు సిద్ధం కండి

- సమగ్ర సర్వేతో బీసీలకు సంపూర్ణ న్యాయం
- రేపు అసెంబ్లీలో బీసీ కోటాపై ప్రత్యేక చర్చ
- మహేశ్వరం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 03, (ప్రజా కలం):

మహేశ్వరం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.మరో రెండు వారాల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున్న ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ నాయకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కే ఎల్ ఆర్ సూచించారు.మున్సిపల్ ఎన్నికలు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కలిగిన అభ్యర్థులు కాంగ్రెస్ అమలు చేస్తున్న అభివృద్ధి, పథకాలు, సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిచ్చెన్న కోరారు.జనాభాలో సగం బీసీలు ఉన్నందున్న వారికి రాజకీయ రిజర్వేషన్ల కోటా పెంచేందుకే కులగణన సర్వే చేసినట్లు చెప్పారు. బీసీలు 46.25 శాతంగా ఉన్నట్లు సర్వేలో లెక్క తేలిందన్నారు కేఎల్ఆర్ జనాభా దామాషా ప్రకారం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై బూసాని కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చ ఉంటుందన్నారు. చట్ట సవరణకు కేంద్రం సహకరిస్తే బీసీలకు పూర్తి న్యాయం చేయ్యేచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

చౌదర్ గూడలో రెచ్చిపోతున్న ఎర్రమట్టి మాఫియా

- అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్న ఎర్ర మట్టి
- రెవిన్యూ అధికారులకు మౌనం పై పలు అనుమానాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా
- ఎర్ర మట్టి మాఫియా పై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి

శంషాబాద్, ఫిబ్రవరి 03, (ప్రజా కలం)

శంషాబాద్ మండల కేంద్రం చౌదర్ గూడ గ్రామంలో ఎర్ర మట్టి మాఫియా రెచ్చిపోతున్న రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. పక్క గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రెవెన్యూ అధికారులతొ ఎర్రమట్టి దందా వ్యాపారులు కుమ్మక్కయ్యారా? అని పలు అనుమానాలు కలుగుతున్నాయి చౌదర్ గూడ గ్రామ రెవిన్యూలో సర్వే నంబర్ 220,221 లో సుమారుగా అసైన్డ్ ల్యాండ్ 150 ఎకరాముల పొలం ఉన్నది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం పేదలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది. భూమి పొందిన రైతులు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు. ఈ భూములు ఎర్రమట్టితో నిండి ఉన్నాయి మార్కెట్లో ఎర్ర మట్టికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఎర్రమట్టిపై కన్నేసిన మట్టి మాఫియా అసైన్డ్ రైతులకు కాసుల ఆశ చూపారు రైతులు కాసుల కోసం చేతులు కలిపారు ఇంకేముంది వెంటనే జెసిబి లతో పెద్ద ఎత్తున ఎర్రమట్టి తవ్వకాలను ప్రారంభించారు. ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుండి ఎర్రమట్టి తవ్వకాలను తోవ్వారు. ఇంతకుముందు దిన పత్రికలలో చౌదర్ గూడ లో ఎర్రమట్టి దందా పేరుతో కథనాలు ప్రచురితమయ్యాయి. ఆ కథనాలను చూసి రెవిన్యూ అధికారులు హడావిడి చేశారు. రెవిన్యూ అధికారులకు మౌనం ఎందుకు? కొన్ని రోజుల తర్వాత తిరిగి మళ్లీ ఎర్రమట్టి దందా తొవ్వకాలను ప్రారంభించారు. రెవెన్యూ అధికారులు ఎర్రమట్టి దందా వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలి? చౌదర్ గూడ గ్రామానికి దూరంగా నిర్మానుష్య ప్రదేశంలో దూరంగా ఉండటంతో వారికి అనువుగా మారింది. దినితో రెచ్చిపోయిన ఎర్ర మట్టి దందా వ్యాపారులు పెద్ద ఎత్తున ఎర్రమట్టిని జెసిబి లతో, టిప్పర్ల తొ రాత్రికి రాత్రే తరలించడం మొదలుపెట్టారు. దీనితో వ్యవసాయ భూములు పనికి రాకుండా పోతున్నాయని ప్రభుత్వ భూములు కాపాడవలసిన రెవెన్యూ అధికారులు మరి ఏం చేస్తున్నారు? ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన మట్టి మాఫియా పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములు కాపాడాలని చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

చౌదర్ గూడలో రెచ్చిపోతున్న ఎర్రమట్టి మాఫియా

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు శూన్యం

తెలంగాణకు అన్యాయం బీజేపీ వివక్షను ఖండిస్తూ నిరసనలు

కలెక్టర్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్

మహేశ్వరం, ఫిబ్రవరి 03, (ప్రజా కలం)

ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వల్లపు సుభాన్ యాదవ్

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు శూన్యం అని మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ అన్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ, టిపీసీసీ పిలుపు మేరకు డిసిసి చల్ల నర్సింహ రెడ్డి నేతృత్వంలో కొంగర కలెక్టర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహేశ్వరం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ హక్కులను కాలరాస్తే ఊరుకోము, కేంద్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. యువత ఈ నిరసన ద్వారా కేంద్రానికి బలమైన సందేశాన్ని పంపిందని, తెలంగాణ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

లక్ష డప్పులు వేల గొంతుకల ర్యాలీకి ముంబైకర్ల సంఘీభావం

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 03:

పంజాబ్ హరియణ ప్రభుత్వాలు వర్గీకరణను తమతమ రాష్ట్రాల్లో అమల్లో పెట్టినప్పుడు, తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఎందుకు అమల్లో పెట్టడం లేదని, సుప్రీం కోర్టు తీర్మానాన్ని తూచ తప్పకుండా అమల్లో పెట్టాలని మాదిగ లోకం ప్రశ్నిస్తుంది. "లక్ష డప్పులు వేల గొంతుకల" పేర ఫిబ్రవరి 7న హైదరాబాద్లో మహార్యాలీ జరగనుంది. అట్టి మహత్తర పోరుకు ముంబై మాదిగజాతిగా మనసారా మద్దతు తెల్పుతున్నామని ఎం.అర్.పి.ఎస్ ముంబై ప్రముఖులు దర్శనం కృష్ణయ్య మాదిగ ప్రకటించారు. ఆదివారం సాయంత్రం ముంబై ఘట్కోపర్ రామాబాయి కాలనీలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద "లక్ష డప్పులు వేల గొంతుకల ఉద్యమానికి సంఘీభావం" నిర్వహించారు. ఇకముందు డి.కృష్ణయ్య మాదిగ మాట్లాడుతూ తాము ముంబై నుంచి భారీ సంఖ్యలో హైదరాబాద్ కు వెళ్లి ప్రత్యక్షంగా ఐతిహాసిక వర్గీకరణ ఉద్యమంలో పాల్గొననున్నట్లు తెల్పారు. ముంబై నుంచి ఎవరైనా పాల్గొనాలనుకుంటే తమను సంప్రదించాలని ఈ మేరకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొలెపాక రవి మాదిగ, గాయకులు బొమ్మ రాములు మాదిగ, ఎర్ర నరసింహ, భీమనపల్లి శీను, మచ్చ స్వామి, అక్కినపల్లి దుర్గేష్ రజక, చౌవల్ రమేష్ మాలజీ, వడ్డేపల్లి నరసింహ, కే. రాజు, బొమ్మ మల్లేష్ మాదిగ, ఒంటెపాక యాదయ్య, బోయ లింగయ్య, మంద లింగస్వామి పాల్గొన్నారు. "ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతాం" పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణన్న నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.



దళారీ వ్యవస్థని పూర్తిగా నిర్మూలిస్తాం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి

అబ్దుల్లాపూర్ మెట్,ఫిబ్రవరి3(ప్రజా కలం):

సోమవారం ఉదయం కొత్తపేట రైతుబజార్ ను సందర్శించి ప్రతి రైతు సమస్యలను అడిగి తెలుసుకుని రైతు బజారు వచ్చే వినియోగదారుల అభిప్రాయాలు తెలుసుకున్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం. రైతు బజార్లలో దళారీ వ్యవస్థకు ప్రమేయం లేదని స్టాల్స్ ఉన్న రైతులు పండించిన పంటను నేరుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతు బజార్లలో వినియోగదారులకు అధికారులు సూచించిన ధరలకు అమ్మి నాణ్యమైన కూరగాయలను ఇవ్వాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి సూచించారు.సోమవారం ఉదయం పాలకవర్గం సభ్యులు అధికారులతో రైతుబజారును పూర్తిగా తిరిగి ప్రతి స్టాల్ ను పరిశీలించి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగింది. అలాగే వచ్చే వినియోగదారుల అభిప్రాయాలు కూడా వినడం జరిగింది.ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..కొత్తపేట రైతు బజార్ ఎదురుగా రైతులకు నష్టం కలిగేలా సాయంత్రం వేళలో కొంతమంది దళారులు అమ్ముతున్న విషయం రైతులు తమ దృష్టికి తేవడం జరిగిందని అట్టి దళారి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని తెలియజేయడం జరిగింది.రైతు బజార్లలో అధికారులు రైతులతో వినియోగదారులతో సమన్వయంతో ఉండాలని సమస్యలు లేకుండా చూసే బాధ్యత అధికారులదేనని తెలియజేశారు.వచ్చే వినియోగదారులకు అమ్ముకునే రైతులకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత మనదే అన్నారు. రైతు బజార్లలో ధరల పట్టిక ప్రకారం అమ్మాలని లేనిచో చర్యలు తప్పవన్నారు. రైతులకు ఏ సమస్య ఉన్న వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి,సభ్యులు బండి మధుసూదన్ రావు,పన్యాల జైపాల్ రెడ్డి,మెగావత్ గణేష్ నాయక్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,దోమలపల్లి అంజయ్య,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్రవంతి తోపాటు సూపర్ వైజర్లు.. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి విద్యార్థులు

యాచారం,ఫిబ్రవరి 03 (ప్రజా కలం)

ఊహించని రీతిలో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితురాళ్ళ కుటుంబాలకి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి జంగమ్మ,సునీత కుటుంబానికి సరైన సమయంలో సహాయం అందించిన తోటి విద్యార్థి మిత్రులు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ తమ తోటి స్నేహితురాలి భర్త మరణించడం వల్ల కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడ్డ విషయాన్ని తెలుసుకున్న మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్ సి 2008 -2009 బ్యాచ్ విద్యార్థులు ఆపదలో ఉండే తమ స్నేహితురాలిని ఎలాగైనా సహాయ పడాలని ఉద్దేశంతో తల కొంత వేసుకొని ఒక్కొకరికి 20000 రూపాయల చొప్పున ఇద్దరికీ కలిపి మొత్తం 40000 రూపాయలను సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.మిత్రురాలి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో 2008-2009 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తపస్వి కి విరాళం అందజేత

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 03:

హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి సతీమణి అనన్య రెడ్డి పట్టణంలోని మామిడిపల్లి లో తపస్వి స్వచ్ఛంధ సేవ సంస్థ వారికి 56000/- (యాభై ఆరువేల రూపాయల) సామాగ్రి డబుల్ డోర్ ఫ్రిడ్జ్, వెట్ గ్రైండర్ ని వస్తూ రూపంలో విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్వి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

డప్పు పిలుస్తుంది

ప్రజా కలం ప్రత్యేకం..

ఊరూరా వాడ వాడల లక్షల డప్పుల - వేల గొంతుల
మహా ప్రదర్శన కోసం దండోరా వేయమని ...
ఫిబ్రవరి 7 న వూరు వాడ కలిసి హైదరాబాద్ రమ్మని ...
డప్పు పిలుస్తుంది ...

మంద కృష్ణ మాదిగన్న నాయకత్వంలో
హక్కుల కోసం కొట్లడమని ...
డప్పు పిలుస్తుంది ...

మండే మాదిగల గుండె చప్పుడును భరతవనికే
కాదు యావత్తూ ప్రపంచానికి తెలిసేలా తనపై దరువు వెయ్యమని
డప్పు పిలుస్తుంది ...

మంద కృష్ణ మాదిగన్న నాయకత్వంలో 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం
ఫిబ్రవరి 7 నెరవేరేలా చేయండని ...
డప్పు పిలుస్తుంది ...

తనపై వేసే ధరువులో మాదిగ జాతి ఆవేదన
ప్రపంచానికి వినిపించేలా ప్రతి ధ్వనిస్తనని ...
డప్పు పిలుస్తుంది ...

నువ్వు మాదిగవైతే నన్ను నీ చంకలో పెట్టుకొని
మాదిగ జాతి ఆడబిడ్డ (భాగమతి) కోసం కట్టిన భాగ్యనగరానికి
డప్పుకు పట్టం కట్టడం కోసం రమ్మని ...
డప్పు పిలుస్తుంది ...

ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో మంద కృష్ణ మాదిగన్న నాయకత్వంలో
ప్రపంచంలో ఎక్కడ ... ఎన్నడూ ... ఎవరు ...
కూడా చెయ్యని సాంస్కృతిక ఉద్యమం చెయ్యమని ...
డప్పు పిలుస్తుంది ...

మీ తోట్ల శ్రీనివాస్ మాదిగ, బాలాపూర్ మండల ఇన్చార్జి

లక్ష డప్పులు వెయ్యి గొంతులు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మార్పీస్ నాయకులు

బాలాపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా కలం ప్రతినిధి)

బాలాపూర్ మండలం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్చార్జ్ తోట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న లక్షల డప్పుల మోతలతో డప్పు చరిత్రను మంద కృష్ణ మాదిగన్న నాయకత్వంలో తిరగరాయమని ఫిబ్రవరి 7 న ఛలో హైదరాబాద్ లక్షల డప్పులు - వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన లో భాగంగా బాలాపూర్ మండల్ లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంబేద్కర్ నగర్ 19 వాడు మరియు రెండో వార్డ్ వేల గొంతుకల లక్ష డప్పుల వాల్పోస్టర్ రిలీజ్ చేయడంతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలాపూర్ మండల ఇన్చార్జ్ తోట్ల శ్రీనివాస్ మాదిగ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మాదిగల మహా భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చంకన డప్పు వేసుకుని హైదరాబాద్ నడి ఒడ్డున జరిగే ర్యాలీ విజయ వంతం

చేయాలనీ పిలుపుని చ్చారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వార్డ్ కార్పొరేటర్ బైగల ఓం ప్రకాష్ మాదిగ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ముచ్చర్ల ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల్ అధికార ప్రతినిధి వంక ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఆలంపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు,కొంద్రు దేవ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 03.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 22 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం విద్యార్థి దశ నుండే ఒక్కొక్కరు ఒక్కొక్క స్థాయిలో స్థిరపడ్డారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించారు. పూర్వ విద్యార్థులు, గురువులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎన్నటికీ మర్చిపోవద్దని ప్రతి ఒక్క గురువును ఆహ్వానించి పెద్ద ఎత్తున సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కొక్క మంచి స్థాయిలో ఉన్నప్పుడే అంతకుమించినది మరోటి లేదన్నారు. గురువులు మాట్లాడుతూ 22 సంవత్సరాలైనా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని ఇక్కడికి ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సునీల్, కుమార్, దుర్గా గౌడ్, రాజు, నర్సింలు, జ్యోతి, గీత, విశాల, వనజ, మంజుల, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భూమిపూజ

నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 3 ప్రజాకలం.

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ని గోపాల్ పెట్ లో శ్రీ శ్రీ శ్రీ హరి

హర పుత్రుడు అయ్యప్పస్వామి నూతన మందిర నిర్మాణానికి భూమిపూజ చేశారు. వసంత పంచమి పురస్కరించుకుని సోమవారం స్వామి వారి మందిర నిర్మాణానికి భక్తి శ్రద్ధలతో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ముందుగా వేద పండితులు ఆలయ నిర్మించే ప్రాంతంలో యజ్ఞం, హెూమాలు నిర్వహించారు.వేద పండితులు దిగంబర శర్మ సారథ్యంలో వేద మంత్రోచ్ఛరణాల మధ్య యజ్ఞ గుండాలు, హెూమాలు నిర్వహించారు.అనంతరం పనులు ప్రారంభించారు. ఈ ఆలయ భూమిపూజ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్,మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్,వివిధ గ్రామాల నాయకులు,అయ్యప్ప సేవా సమితి ముఖ్యులు వంశీకృష్ణ గౌడ్ ,వీరేందర్ గౌడ్, అవినాష్,సత్యనారాయణ, గోపాల్రెడ్డి,శివ భక్తులు పాల్గొన్నారు.

జ్ఞాన ప్రదాయని... శ్రీ విద్యాధరి క్షేత్రం....

వర్గల్ క్షేత్రంలో...శ్రీ వసంత పంచమి వైభవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

శ్రీ పంచమి పర్వదినాన...పది వేల అక్షరాభ్యాసాలు

గజ్వేల్ నియోజకవర్గం: 03 ఫిబ్రవరి (ప్రజా కలం ప్రతినిధి)

శ్రీ పంచమి పర్వదినాన వర్గల్ క్షేత్రం ఆధ్యాత్మిక వైభవం సంతరించుకుంది. వసంత పంచమి మహెూత్సవాన్ని పురస్కరించుకొని క్షేత్ర సముదాయం అమ్మవారి నామస్మరణతో మార్మోగగా, సోమవారం తెల్లవారుజామున

శ్రీవిద్యాసరస్వతి అమ్మవారికి వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి శ్రీ పంచమి వేడుకలకు అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, పల్లకి సేవ, లక్ష పుష్పార్చన, చెప్పన్ బోగ్ నివేదన, శ్రీ విద్యాజ్యోతి దివ్యదర్శనం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పర్వదిన సందర్భంగా క్షేత్రానికి యాభై వేల మందికి పైగా భక్తులు తరలిరాగా, పదివేలకు పైగా అక్షరాభ్యాసాలు జరిగినట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేయగా, రెండు రోజులపాటు ఆలయ సముదాయం భక్తులతో కిటకిటలాడి%శీ%ది. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

విపత్తులు సంభవించిన సమయాల్లో ప్రజలకు అండగా నిలవాలి

ఆపద మిత్ర శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 03:

అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ వాలంటీర్లకు సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సూచనల మేరకు కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు ఇరవై రోజుల పాటు 'ఆపద మిత్ర' కార్యక్రమం పేరిట శిక్షణను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా కానీ, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారికి ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించే కార్యక్రమానికి 2016 లో శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రయోగాత్మక దశగా దేశంలోని 30 జిల్లాలలో మొదటగా ఈ తరహా శిక్షణ అందించారని, దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో వాలంటీర్లను ఎంపిక చేసి ఆపద మిత్ర పేరిట శిక్షణ అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వతేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఎంతో కీలకమైనదని, అన్ని అంశాలను శ్రద్ధగా ఆకళింపు చేసుకోవాలని, విపత్తులు సంభవించిన సమయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని హితవు పలికారు. ఏవైనా అంశాలు అర్థం కాకపోతే నిస్సంకోచంగా వాటి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆపద మిత్ర కార్యకర్తలకు మొదటి విడత శిక్షణ సమయంలో గుర్తింపు కార్డుతో పాటు, ధ్రువీకరణ పత్రం అందజేస్తారని, రెండవ దశ శిక్షణలో బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, మూడవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సుమారు 10 వేల రూపాయల వరకు విలువ గల ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పరికరాలను అందించడం జరుగుతుందని వివరించారు.

భారీ వర్షాలు, అగ్ని ప్రమాదాలు వంటివి సంభవించిన సమయంలో ఎలా వ్యవహరించాలి, సీపీఆర్ ఎలా నిర్వహించాలి తదితర అంశాలను శిక్షణలో క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. భూకంపం, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కానప్పటికీ, అవి సంభవించిన సమయాలలో తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు

ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆపదమిత్ర కార్యకర్తలు ఎంతో గురుతర బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉన్నందున శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుకోని రీతిలో ఉపద్రవాలు సంభవించినప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ నష్ట నివారణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ సైనికులుగా సమర్థవంతమైన పాత్రను పోషిస్తూ ఆపదమిత్ర కార్యక్రమానికి సార్థకత చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఎంత త్వరగా స్పందిస్తే, అంత ఎక్కువగా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా భారీ వర్షాలు కురిసినప్పుడు, భూకంపాలు, పేలుళ్లు వంటి విపత్తులు సంభవించినప్పుడు, ప్రమాదకర రసాయనాలు విడుదలైన సమాయాలలో ఎలా వ్యవహరించాలి, ఎలాంటి పరికరాలు వినియోగించాలి, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలను అగ్నిమాపక శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ ప్రదర్శనల ద్వారా ఇరవై రోజుల పాటు ప్రయోగాత్మకంగా శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 141 ఫిర్యాదులు

నిజామాబాద్ ఫిబ్రవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 141 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

కాగా, అర్జీలను పెండిరగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సందర్భగా డీ-వార్మింగ్ డే ను పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాస మహెూత్సవం

గజ్వేల్:03 ఫిబ్రవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల యందు మాగశుద్ధ శ్రీ పంచమిని వసంత పంచమిగా సందర్భంగా సోమవారం విద్యాది దేవత అయిన శ్రీ సరస్వతి మాత జన్మించిన రోజు ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసము చేయించినచో చిన్నారుల్లో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, ధారణ శక్తి, మేధాశక్తి పెంపొంది చక్కటి విద్యావంతులు అవుతారని మన యొక్క నమ్మకం. ఈ సందర్భంగా గజ్వేల్ శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాస మహెూత్సవాన్ని ప్రధానాచార్యులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణపతి పూజ, సంకల్పము,సరస్వతి అష్టోత్తరము, అక్షరాభ్యాసము, ప్రవచనము, శాంతి మంత్రము మరియు ప్రసాద వితరణతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఫోటోతో పాటు బాసరలో అర్చన చేయించినటువంటి కుంకుమను కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది చిన్నారులకు వారి తల్లిదండ్రులు అక్షర స్వీకారం చేయించుకున్నారు అని పాఠశాల ప్రధానాచార్యులు హరిణాపవన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ మరియు ప్రబంధకారుని సభ్యులు డా.నరేష్ బాబు,డా.శ్రీధర్, డా.నాగేందర్, నాయిని సందీప్, వీరితో పాటు ఆధ్యాత్మిక ప్రవచన మాతాజీ చాడా.పద్మ ఆధ్యాత్మిక విషయాలు, విద్యాభ్యాసం లో తల్లుల పాత్ర పై ప్రసంగించారు. అనంతరం కొరిడె.పవన్ కుమార్ శర్మ సరస్వతీ వైభవం పై ప్రవచనం చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోషకులు మరియు భక్తులు సుమారుగా వంద మంది పాల్గొన్నారు. నూతన అడ్మిషన్ ప్రక్రియ కూడా ప్రారంభించారు.శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో మీ చిన్నారుల కు చదువు, వారి భావి జీవితానికి వెలుగు అని తెలిపుతూ హరిణాపవన్ సంతోషం వ్యక్తం చేశారు.

వ్యభిచార గృహంపై దాడి

నిజామాబాద్,ఫిబ్రవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)

నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార గృహం పై దాడి చేసి ఒక నిర్వాహకురాలిని, ముగ్గురు బాధిత మహిళలను, ఒక విటుడినినగదు 3660 రూపాయలు 2 నిరోద్ ప్యాకెట్లు, 4 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి సోమవారం తెలిపారు.

టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ ఇన్చార్జి సిపి సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్క్

ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది నిజామా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మారుతి నగర్ లోని వ్యభిచార గృహం పై రైడ్ చేశారు.

ఈ దాడిలో ఒక నిర్వాహకురాలిని, 3 బాధిత మహిళలను 1విటుడు, నగదు 3660 రూపాయలు 2 నిరోద్ ప్యాకెట్లు ,4 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం నిజామాబాద్ రూరల్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించామని తెలిపారు.

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

నిజామాబాద్,ఫిబ్రవరి 03: (ప్రజా కలం ప్రతినిధి)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం యొక్క జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్, జిల్లామెజిస్ట్రేట్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులందరూ ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారినీ , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మరియు వివిధ సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10 వ తేదీన జిల్లా వ్యాప్తంగా 1 -19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెన్డజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో, హాస్టల్స్‌లో మతపరమైన పాఠశాలలు, కళాశాలల్లో ఈ అల్బెన్డజోల్ మాత్రలు అందించబడుతాయని తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని తెలియజేసీ, పాఠశాల ప్రార్థన సమయంలో, ఎన్ఎంసి సమావేశాల్లో, అంగన్వాడి మదర్స్ కమిటీ సమావేశాల్లో, న్యూట్రిషన్ డే కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు, కళాశాలల్లో కూడా ఈ అల్బెన్డజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్రీ మేడం గారు మాట్లాడుతూ అల్బెన్డజోల్ మాత్రలు పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యానికి

మంచిదని, ఈ మాత్ర వల్ల నులిపురుగులను, రక్తహీనతను నిర్మూలించి ,పోషకాహార గ్రాహ్యతను, ఏకాగ్రతను, హాజరు శాతాన్ని పెంచుతుందని , అన్ని పాఠశాలల్లో చేతుల శుభ్రతపై మరియు వీధుల్లో దొరికే చిరుతిళ్లను తినకుండా నిషేధించాలని, భోజనం చేసిన తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి నమిలి తీసుకో నే విధంగా ,ప్రార్థన సమయంలో అవగాహన కలిగించాలని, ఎవరైనా పిల్లలు అనారోగ్యం కారణంగా కానీ మరి ఏ ఇతర కారణాల వల్ల ఐన అల్బెన్డజోల్ మాత్రలు ఫిబ్రవరి 10 వ తారీఖున వేసుకోనట్టయితే మాప్ అప్ డే నాడు అనగా ఫిబ్రవరి 17 వ తారీఖున తప్పని సరిగా వేసుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా 100 శాతం విద్యార్థులు ఆల్బెండజోళు మాత్రలు తీసుకునేలా బాధ్యత తీసుకోవాలని, అంగన్వాడి టీచర్లు వారి వద్ద ఉన్న రిజిస్టర్డ్, అన్ రిజిస్టర్డ్ పాఠశాల ,కళాశాలకు వెళ్లని విద్యార్థుల జాబితా ఆధారంగా ఆల్బెండజోల్ మాత్రను అందించాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు అంకిత, రెవిన్యూ కిరణ్ కుమార్, డిఆర్‌డిఓ సాయగౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్, మెప్మా పీడీ రాజేందర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ రమేష్, డాక్టర్ రాజు, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, పిఓ డాక్టర్ వినీత్, జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి నాగోరావు, విద్యాశాఖ నుండి విజయభాస్కర్, ఆర్.బి. స్.కె మేనేజర్ సచిన్, డి హెచ్ ఈ ఫన్ వూర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ వెంకటేశం, ఆర్.బి. స్.కె సిబ్బంది, పాల్గొన్నారు.

పేదలను విస్మరించి కార్పొరేట్ల కడుపు నింపే కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బిజెపి సంకీర్ణ ప్రభుత్వం బడ్జెట్ ని ప్రవేశపెట్టింది, ఈబడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలు బిజెపికి ఎనిమిది ఎంపీ సీట్లు కట్టబెడితే బడ్జెట్లో తెలంగాణను పూర్తిగా విస్మరించి బిజెపి దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఇప్పుడు ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి మిగతా రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపించారని విమర్శించారు. తెలంగాణలో ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచే విధంగా తక్కువ బడ్జెట్ ని కేటాయించడం జరిగిందని, అలాగే వ్యవసారంగానికి సరైన బడ్జెట్ కేటాయించలేదు, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేదలు కార్మికులు వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలను కార్మికులను రైతులను సమీకరించి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, ఈ.దేవదానం, కే. శీను, మల్లారెడ్డి, వీరేష్, సాధులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని కృప కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

జగద్గిరిగుట్ట డివిజన్ కొండపై భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరినట్లు తెలిపారు. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబుగౌడ్, శశిధర్, జైహింద్, మెట్ల శీను, బండ మహేందర్, అంజనేయులు యాదవ్, వెంకటేష్, దాసు, సుధాకర్, జయకృష్ణ, మహేష్, విఠల్, పాపిరెడ్డి, అజం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మైదానంలో QMRSA స్పోర్ట్స్ మీట్స్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కృష్ణ నగర్ లో కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నయిజ్డ్ స్కూల్ అసోసియేషన్ (QMRSA) వారి ఆధ్వర్యంలో నిర్వహించించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి

చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి హాజరై మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థులకు శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వివరించారు. ప్రైవేట్ స్కూళ్ల యజమానాలను విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తీరును అభినందించారు. ఈకార్యక్రమంలో MEO జెమిని కుమారి, QMRSA చైర్మన్ శివయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నర్సి రెడ్డి, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, జనరల్ సెక్రటరీ రవి కుమార్, ట్రెసరర్ గోవర్ధన్ రెడ్డి, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, శివ, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

వసంత పంచమి సందర్భంగా మెదక్ జిల్లా పెరూర్ గ్రామం లో సరస్వతి ఆలయం దర్శించుకున్న బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లిక అశోక్ వీరమణి ఉమాదేవి శోభ రాణి

ఆలయ అభివృద్ధికి విరాళం

తుర్కపల్లి, ఫిబ్రవరి 03(ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం రోజున జరగబోయే శ్రీలక్ష్మినర్సింహా స్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని, స్వామివారి కల్యాణానికి,ఆలయ అభివృద్ధికి షా షా ప్రాపర్టీస్ ఎం డి ఈశ్వర్ రెడ్డి 30116, ముప్పైవేల నూట పదహారు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గుట్టపైకి వెళ్లే దారి మరమ్మతులు చేస్తానని హామీ ఇచ్చారు. కల్యాణానికి సహకరించిన ఈశ్వర్ రెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూరుగు మధుసూదన్ రెడ్డి,నాగాయపల్లి శివరాములు, బొడ్డేలి రాజు,తిరుక్కోలు నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

తుర్కపల్లి, ఫిబ్రవరి 03(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం లోని పడా ల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్లో వసంత పంచమి నీ పురస్కరించుకొని

సరస్వతి దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పడాల చంద్రం ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీబీస్ఈ తరహాలో బోదిస్తామని అందుకోసం అడ్మిషన్ల ను ప్రారంభించమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కారింగుల నర్సింగరావు గౌడ్ 26వ వర్ధంతి.. నివాళులు అర్పించిన -తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

కాప్రా మండల్ ప్రజాకలం ప్రతినిధి

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మాజీ సర్పంచ్ కారింగుల నర్సింగరావు గౌడ్ 26వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్

రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై నర్సింగరావు గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జవహర్ నగర్ వ్యవస్థాపకులు నర్సింగరావు గౌడ్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్లు, నిహారిక గౌడ్, వేణు, కూతాడి సాయికుమార్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, దొంతగాని కోటేశ్ గౌడ్, అనిల్ ముదిరాజ్, మరియు కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 12 జ్యోతిర్లింగాల మహా పడిపూజ

భూదాన్ పోచంపల్లి జనవరి 03,(ప్రజా కలం ప్రతినిధి)

మండల పరిధిలోని దంతూరు గ్రామంలో సోమవారం మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ గృహంలో శివ గురు స్వామి నురవి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో 12 జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించి అనంతరం జ్యోతిర్లింగాలను వెలిగించి శివ స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు ఎర్ర అశోక్ గురుస్వామి, బాలా చారి గురుస్వామి, సురివి శివ గురుస్వామి, ఈ కార్యక్రమంలో సిద్ధ గౌని వెంకటేశం, లింగస్వామి, సైదులు గౌడ్, ఎర్ర కొండల్ గౌడ్ , ఎర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

అమ్మానాన్నలే అద్భుత దైవాలు!

తుర్కపల్లి, ఫిబ్రవరి 03(ప్రజా కలం ప్రతినిధి)

అమ్మానాన్నలే అద్భుత దైవాలని సహజ కవి మెరుగు వెంకట దాస్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాముల వారి 23వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాహరోహణ, సత్య ప్రకాశానంద స్వాముల విగ్రహానికి అభిషేకాలు, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, మాతృ పిత్రుల పూజ, మాతృ పితృ సేవ సంకల్పితులకు సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కంటే మించిన దైవం తల్లిదండ్రులేనని అన్నారు. తల్లిదండ్రులను పూజించడం దేవుని పూజించడంతో కంటే ఎక్కువ అని అన్నారు? ఈ కలియుగంలో తల్లిదండ్రులను పూజించడం డాక్టర్ అంబటి చేన్న కిష్టయ్య విమల దంపతులు చేస్తున్న పూజలు సంతోషకరంగా ఉన్నాయని ,వీళ్లను ఆదర్శంగా తీసుకొని సమాజం మారాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కులకర్ణి రమాదేవి, గుడి గంటల రాములు, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి, వేదానంద స్వామి, యాదగిరి ,నిత్యానంద స్వామి, శోకం వేమన కృష్ణ ,మెరుగు సదానందం, గోధుమ కుంట పోచయ్య, డాక్టర్ శ్వేతా వినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత డాక్టర్ అరుణ సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,సహజ కవులు, భక్త బృందం, సామాజికవేత్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

పోచంపల్లి ఇక్కత్ సందర్శించిన నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజీక్ స్టడీస్

రక్షణ కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ శ్రీ మేజర్ జనరల్ సామర్ధ్ నాగర్

భూదాన్ పోచంపల్లి జనవరి 03 , (ప్రజా కలం ప్రతినిధి)

వివిధ దేశాలకు చెందిన 16 మంది ప్రతినిధులు నేడు యాదాద్రి భువనగిరి జిల్లాను సందర్శించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా మొదటగా శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని పిమ్మట భూదాన్ పోచంపల్లి లోని టూరిజం మ్యూజియంను సందర్శించి చేనేత కళాకారుల నైపుణ్యాలను చేనేత విశిష్టతను స్వయంగా వీక్షించారు. అదేవిధంగా సాయని భరత్ గారి చేనేత యూనిట్ ను సందర్శించి ఇక్కత్ చీరల తయారీలో నూలు దారం నుండి చీర తయారయ్యే వరకు గల వివిధ దశలను శ్రద్ధాసక్తులతో చూసి, నైపుణ్యతను గమనించి కొనియాడారు, అటుపిమ్మట పోచంపల్లి చేనేత సహకార సంఘం ను సందర్శించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం జరిగింది అనంతరం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో గల ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్కును సందర్శించడం జరిగింది.

వవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్క్ యొక్క వివరాలను విశిష్టతను తెలుసుకున్నారు అదేవిధంగా జిల్లా యొక్క వివిధ శాఖల వివరాలను సహాయ సంచాలకులు (ఇండస్ట్రియల్) గారు వివరించడం జరిగింది. ఇట్టి పర్యటనలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో, ఆర్డిడి పద్మ, చేనేత మరియు జౌళి శాఖ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ బడా కార్పొరేట్లు కోసమేనా తెలంగాణకు తీవ్ర అన్యాయం

-అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి

అడ్డగూడూర్/ఫిబ్రవరి03 (ప్రజాకలం ప్రతినిధి)

TPCC అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలమేరకు అడ్డగూడూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనంలి చేసి లిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది

ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి మరియు తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు కప్పల రాజేష్,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు చెడే అంబేద్కర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేష్ కలిసి ఉమ్మడిగా మాట్లాడుతూ లికేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది.బడ్జెట్ ప్రసంగం మొత్తంలో తెలంగాణ పదం ఊసే లేదు. ముఖ్య మంత్రి తో పాటు తెలంగాణ మంత్రులు రాష్ట్ర అధికారిక యంత్రాంగం పలుమార్లు విజ్ఞప్తి చేసిన తెలంగాణ రాష్ట్రంపై కనీస ప్రేమ చూపట్లేరు.మన రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్న ఒక్కరు కూడా తెలంగాణ కి రావాల్సిన బడ్జెట్ గురించి మాట్లాడక పోవడం వారి అసమర్ధతకు నిదర్శనం వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వలంబట్ల రవి, అడ్డగూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సోమిరెడ్డి, మాజీ ఎంపిటిసి గూడెపు పాండు, బీసీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి రమేష్ బొమ్మగొని లక్ష్మయ్య, అడ్డగూడూర్ మాజీ సర్పంచ్ మంద రామచంద్రుడు, గూడపు వెంకన్న,గట్టు సింగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవీంద్ర చారి,యూత్ కాంగ్రెస్ నాయకు లు , అసర్ల మచ్చ గిరి, మహమ్మద్ షకీల్, ఎలుక సైదులు యాదవ్, పండుగ మహేష్ ,మందుల వెంకటేష్, బుడుగుల రవి,పరిగెళ మహేష్,షేక్ సమీర్ భాయ్,అలుగు బెల్లి సాయి రెడ్డి , సోహెల్, నజీర్, తదితరులు పాల్గొన్నారు

తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి తరలి వెళ్లిన వెల్దేవి కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూర్/ఫిబ్రవరి 03(ప్రజాకలం ప్రతినిధి)

మోత్కూరు మండల కేంద్రంలోని LN గార్డెన్స్ లో జరిగే తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెల్దేవి కాంగ్రెస్ నాయకులు అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బయలుదేరడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీష్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రొడ్డ మల్లేష్ సీనియర్ నాయకులు రాచకొండ శ్రీను, రవి, సత్తయ్య,శ్రీను,రుక్మారెడ్డి, చంద్రారెడ్డి, రామలింగయ్య,

లక్ష్మయ్య,అంజయ్య,అంజయ్య, నరసయ్య,రాములు,శ్రీను, ఆగయ్య,వెంకన్న,మల్లయ్య, చిన్న వెంకటయ్య, సైదులు,లక్ష్మీ నర్స్,మరియు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో ఉపఎన్నికల తప్పవు - కేటీఆర్ జోస్యం

ఫిరాయింపుల పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
ఎంత సమయం కావాలని స్పీకర్ కు సుప్రీంకోర్టు ప్రశ్న

హైదరాబాద్,
ఫిబ్రవరి 3 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవా? సుప్రీం కోర్టు ఆదేశాలతో బీఆర్ఎస్ లో ఉత్సాహం తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని భారత రాష్ట్ర సమితి ఆశాతో ఎదురు చూస్తుంది. తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన ఆధేశాలతో తెలంగాణలో ఉపఎన్నికల అనివార్యంకానున్నట్లు తెలుస్తుంది. అందుకోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చేసిన ట్విట్ మరోసారి సంచలనంగా మారింది. దీనితో ఆ పార్టీ నేతల్లో కొత్త ఉత్సాహానికి తెరలేపింది. గత కొద్ది రోజులుగా పార్టీ మారిన ఎమ్మెల్యేల పై వేటు వేయాలని డిమాండ్ చేస్తున్నబీఆర్ఎస్ నేతలు మొదట హైకోర్టును ఆశ్రయించారు. ఆతర్వాత సుప్రీం కోర్టుకు వెల్లారు. విచారణ చేపట్టిన బీఆర్ఎస్ పార్టీని వీడిన నేతల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ముందు వారి గోడును వెల్లబోసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి పై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్టు జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. దీనితో బీఆర్ఎస్ సొమ్ము చేసుకునేందుకు ప్రయత్న

చేసింది. దీనితో ప్రజలను తమ వైపు తిప్పుకు నేందుక శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సిద్ధం కావాలని నేతలకు సూచనలు చేశారు. ముఖ్యంగా ముగ్గురు నేతల పై చర్యలు తీసుకోవాలని మొదట కోర్టును కోరిన బీఆర్ఎస్ నేతలు తాజాగా మిగతా వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. వాదనలు విన్ని కోర్టు కేసు విచారణను ఈనెల 10కి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. ఇది ఇలా ఉంటే గతంలో కేటీఆర్ దాఖాలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం జత చేసింది. కాగా దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల అనర్హత పిటిషన్‌తో కలిపి కేసును విచారిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అనర్హత పై స్పీకర్ నిర్ణయం ఏంటీ? పార్టీమారిన నేతల పై స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితమే సుప్రీం కోర్టులో విచారణచేపట్టింది. ఈ సందర్భంగా సందర్భంగా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడానికి ఇంకా ఎంత సమయం కావాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను సూటింగా ప్రశ్నించింది. దీనితో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా లేదా? అన్నది కూడా ప్రశ్నార్థంగా మారింది. సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి నిర్ణయం తీసుకుంటే ఎమ్మెల్యేల పరిస్థితి ఎలా ఉంటుంది? వేటు వేస్తారా లేదా స్పీకర్ తీసుకునే నిర్ణయం పై ఆధారపడి ఉందని తెలుస్తుంది. ఇంత కాలం గడిచిన తర్వాత కూడా నిర్ణయం తీసుకలేదంటే సుప్రీంకోర్టు లో స్పీకర్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

హాస్టల్లో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో
విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ ఫిబ్రవరి 03 ప్రజాకలం:విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలున్న ఆహారం అందించాలని హాస్టల్ నిర్వాహకులకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. వలిగొండ మండల పరిధిలోని కేజీబీవీ స్కూల్ ను సందర్శించి వంటగది,ఆహార నిల్వలు,గదులు,పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలని,వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు,నాణ్యమైన సామగ్రి మాత్రమే వాడాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన 40 శాతం మెస్ చార్జీలకు అనుగునంగా పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన,ఆరోగ్యవంతమైన శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు సరిపడా పప్పు దినుసులు ఇవ్వడం లేదని టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో కోతుల బెడద నివారించేందుకు సీఎస్ఆర్ కాంపోనెంట్ నిధులతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు సరిపడ బెడ్స్ త్వరలో ఏర్పాటు చేస్తామని, హాస్టల్లో మెనూ పాటించకుండా ఎమారుపాటుగా ఉండే అధికారలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్

- పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి
- కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ ఫిబ్రవరి 03 ప్రజాకలం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధరణి మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం, రిజిష్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులకు ఆదేశించారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మండల సర్వేయర్ వద్ద పెండింగ్లో ఉన్న ధరఖాస్తుల సర్వే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో జితేందర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు

టెండర్లను కేటాయించాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6/- చెల్లించాలి.
- సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి.
- సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యం–యల్) న్యూడెమోక్రసీ అశోక్ డిమాండ్ చేశారు. 50 ఆకులతో కూడిన కట్టకు రూ.6/– ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనస్సు ఆకుసేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్లు పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారనీ, వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు వున్నాయనీ, ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెదార్లు, గిర్దావర్ల జీతాలు, లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీ–పురుషలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచి, అమలు చేయించాలని ఆయన డిమాండ్ చేస్తున్నది.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com